మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శుక్రవారం 24 జనవరి 2025 పేజీలు 8


# అర్హులైన ప్రతిపేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు

- కల్వకుర్తి లిఫ్ట్‌తో పూర్తిగా వలసలను నివారించాం..
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం వనపర్తి జిల్లాకు 175 కోట్ల రూపాయలను కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం - రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రభుత్వ లక్ష్యాలు అన్యాక్రాంతం కాకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలనే గ్రామ సభలు పెట్టీ ప్రజామోదం పొందటం జరుగుతుందని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనున్న నాలుగు సంక్షేమ పథకాల పై రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామ సభల్లో భాగంగా గురువారం ఉదయం ఘనపూర్ మండలంలోని సల్కలాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిజమైన లబ్ధిదారులకే అందాలని, ఇంకా ఎవరైనా మిగిలిపోయిన, పేర్లు జాబితాలో లేకున్నా నమోదు చేసుకొనేందుకు గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కేవలం వనపర్తి జిల్లాకే 175 కోట్ల నిధులు కేటాయించడం జరిగిందన్నారు. పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో కాకుండా నాణ్యమైన బోధనలు అందించే ప్రభుత్వ పాఠశాలల్లో నే చదివించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ సల్కలాపూర్ లో ఏర్పాటు చేసిన గ్రామ సభ ఒకప్పటి ప్రజాకోర్టును తలపిస్తుందనీ, ప్రజాకోర్టులో న్యాయ అన్యాయాలను విచారించినట్లె గ్రామ సభలో నిజమైన లబ్ధిదారుల ఎంపిక ప్రజల ఆమోదంతో రూపొందించడం జరుగుతుందన్నారు. త్వరలో నాగర్ కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గంలో ఒక భారీ పరిశ్రమ రాబోతుందని, దీనిపై దావోస్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఒప్పందం చేసుకున్నట్లు వెల్లడించారు. స్థానిక శాసనసభ్యుల కోరిక మేరకు ఇక్కడ ఒక బ్యాంకు ను, ఒక నైపుణ్య శిక్షణ

మిగతా 2లో

# సమైక్య భవన నిర్మాణానికి ఎమ్మెల్యే, కలెక్టర్ భూమి పూజ

- ఇందిరమ్మ ఇండ్ల పథకానికి జిల్లాకు 7000 మంజూరు



**అలంపూర్ మేజర్‌న్యూస్:** మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. గురువారం దౌదర్ పల్లి మెడికల్ కళాశాల వద్ద ఐదు కోట్ల రూపాయల వ్యయంతో జిల్లా మహిళ సమాఖ్య భవన నిర్మాణ పనులకు స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది కోటీశ్వరులు కావాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం పాఠశాలల విద్యార్థులకు రెండు జతల స్కూల్ యూనిఫారాలు కొట్టేందుకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా జిల్లాకు 7 వేల ఇండ్లు మంజూరు కాబోతున్నందున, ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇటుకల తయారీ యూనిట్లను మహిళా సంఘాలకు అందించేందుకు కృషి చేయడంజరుగుతుందన్నారు. మహిళా సంఘాలకు బ్యాంకులు కూడా విరివిగా రుణాలు మంజూరు చేస్తున్నందున సోలార్ యూనిట్లు, పౌల్ట్రీ, ఫిష్ యూనిట్లు మంజూరు చేసి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడుతుందన్నారు. కోయంబత్తూరులో మహిళా సంఘాలకు అమలు చేస్తున్న కార్యక్రమాలపై ఆసక్తిగల జిల్లా మహిళా సంఘాల మహిళలను ఎంపిక చేసి శిక్షణ ఇప్పించేందుకు పంపించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మహిళా సంఘాలు వివిధ రకాల వ్యాపారాలు నిర్వహించి ఆర్థికంగా అభివృద్ధి చెంది రాష్ట్రంలో రోల్ మోడల్ గా నిలువాలని ఆకాంక్షించారు. ఈ భవన నిర్మాణాన్ని సెప్టెంబర్ మాసం వరకు పూర్తి చేయడం జరుగుతుందని, కార్పొరేట్ స్థాయిలో భవనాన్ని నిర్మించి ఇందులో అన్ని సదుపాయాలతో పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, మహిళా సంఘాల కోసం ఒక ఎకరం 15 గుంటల స్థలంలో రూ. 5 కోట్ల వ్యాయంతో నూతన భవన నిర్మాణం చేపట్టడం సంతోషదాయకమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు సోలార్ యూనిట్లు అందించి ఆదాయం సమకూర్చనున్నందున మహిళలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. తమ ఇళ్లలో వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేసి విక్రయించుకునే విధంగా కాటేజ్ ఇండస్ట్రీలను ఏర్పాటు చేయాలని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల ద్వారా పెద్ద పెద్ద వ్యాపారాలు నిర్వహించాలని, ఇందుకు బ్యాంకర్లు మహిళా సంఘాలకు సబ్సిడీతో కూడిన రుణాలు అందించడం జరుగుతుందని తెలిపారు. సోలార్ యూనిట్లుతొ పాటు గొర్రెలు, కోళ్లు, ఫిష్ యూనిట్లు నెలకొల్పుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు.

మిగతా 2లో

# సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**మక్తల్ మేజర్ న్యూస్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు కొత్త సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని, ఎవరు ఆందోళన చెందవద్దని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. గురువారం మక్తల్ పట్టణంలోని కేశవ నగర్ వార్డు కమిటీహాల్‌లో 3, 7, 11, 15 వార్డుల కు సంబంధించిన వార్డు సభను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా అమలయ్యే నాలుగు పథకాల అమలుపై ఎలాంటి అనుమానాలు,సందేహాలు పెట్టుకోవద్దని చెప్పారు. అర్హత కలిగిన వాళ్ళ పేర్లు జాబితాలో లేకపోతే ఆయా వార్డు సభలలో లేదా మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రంలో మళ్ళీ పథకాల లబ్ధి కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే వార్డు సభలో అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అయితే సభలో కొందరు గతంలో మక్తల్ మేజర్ పంచాయతీగా ఉన్నప్పుడు తమకు జాబ్ కార్డులు ఉండేవని, ఇప్పుడు జాబ్ కార్డులు లేవని, తమకు ఇందిరమ్మ ఆత్మీయ

మిగతా 2లో

# కాంగ్రెస్ పాలనలో... ప్రశ్నార్థకంగా పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు పనులు

- ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి ప్రాజెక్టుకు నీటి తరలింపు ప్రతిపాదన అనాలోచితం
- ఉమ్మడి పాలమూరు జిల్లాకు తీవ్ర అన్యాయం
- శ్రీశైలం ప్రాజెక్టు నుంచి కాకుండా... జూరాల ప్రాజెక్టు నుండి పాలమూరు - రంగారెడ్డి పనులు చేపట్టాలి
- విలేకరుల సమావేశంలో మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ



**ఆత్మకూర్, మేజర్‌న్యూస్:** పాలమూర్ – రంగారెడ్డి పథకం నిర్మాణంలో భాగంగా కొత్తగా ప్రతిపాదించిన పాలమూర్ – డిండి అనాలోచిత ప్రతిపాదనని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ తీవ్రస్థాయిలో విమర్శించారు. గురువారం ఆత్మకూర్ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాల ప్రతిపాదన మూలంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా తీవ్ర అన్యానికి గురికానున్నదని ఆందోళన వెలిబుచ్చారు. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి కాకుండా జూరాల ప్రాజెక్టు నుంచి పాలమూరు – రంగారెడ్డి ఎత్తిపోతల పథకం చేపట్టాలని, తద్వారా మహబూబ్‌నగర్ పార్లమెంటు పరిధి ఎగువ ప్రాంత భూములు సాగు భూములై ప్రజాజీవనం బాగుపడుతుందని పేర్కొన్నారు.

మిగతా 2లో

# నేనెవరికీ శత్రువును కాను.... నన్ను అవమానిస్తే ఊరుకోను

- ఒక్కామెనే కదా ఏం చేస్తది అనుకుంటున్నారేమో... మొన్న పార్లమెంటు ఎన్నికల్లో చూపించాను కదా
- ఎమ్మెల్యే శ్రీహరి పై ఎంపీ అరుణ ఫైర్



**ఆత్మకూర్, మేజర్‌న్యూస్:** మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పై ఎంపీ డీకే అరుణ ఫైర్ అయ్యారు. ప్రోటోకాల్ విషయంలో అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఆత్మకూర్ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద అమృత్ 2.0 తాగునీటి పథకం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిపై ఎంపీ అరుణ అసహన వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ పద్ధతిలో ఎంపీగా హాజరయ్యే కార్యక్రమాలకు కనీసం సమాచారం కూడా ఇవ్వడం లేదని, నామ మాత్రంగా వాట్సాప్ మెసేజ్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం ప్రారంభోత్సవానికి సమాచారం ఇవ్వడం లేదని... అమృత తాగు నీటి పథకానికి ఎంపీగా తాను వస్తున్నానని తెలిసి ఎమ్మెల్యే హాజరు కాలేదని పేర్కొన్నారు. సీఎం సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లోని అభివృద్ధి పనులలో ఎంపీగా తాను హాజరైతే, ముఖ్యమంత్రి రేవంత్ సోదరుడు తిరుపతి రెడ్డి కూడా హాజరయ్యారని చెప్పారు. కానీ మక్తల్ నియోజకవర్గంలోఅలాంటి పద్ధతి లేకపోవడం విచారకరమన్నారు. ఒక్కామెనే కదా ఏం చేస్తది అనుకుంటున్నారేమో... మీకు తెలుసు కదా మొన్న జరిగిన పార్లమెంటు ఎన్నికల గురించి అంటూ చెప్పుకొచ్చారు. నేనెవరికీ శత్రువును కానని, నన్ను అవమానిస్తే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. పేదల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం తట్టుకోవడంలేదని, ఎక్కడికక్కడ అడ్డుకునే ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో వేర్వేరు పార్టీలు అధికారంలో ఉన్నాయని, కలిసిమెలిసి పని చేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీ డీకే అరుణ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి సూచించారు.

## సమైక్య భవన నిర్మాణానికి ఎమ్మెల్యే, కలెక్టర్ భూమి పూజ

(మొదటిపేజీ తరువాయి)

మహిళా సంఘాల సభ్యులకు శిక్షణ కార్యక్రమాలతో పాటు రోజు వారి కార్యక్రమాలు నిర్వహించుకునే విధంగా మహిళా సంఘం భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నరసింహారావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, పంచాయతీరాజ్ ఈ ఈ దామోదర్ రావు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సంగీత, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయి

(మొదటిపేజీ తరువాయి)

భరోసా పథకం వర్తింపచేయాలని జిల్లా కలెక్టర్ ను వార్డు వాసులు కోరారు. స్పందించిన కలెక్టర్ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయానికి చేరుకున్న కలెక్టర్ అక్కడ కొనసాగుతున్న ఆన్ లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భోగీశ్వర్, కార్యాలయ అధికారులు, వార్డు ఆఫీసర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతిపేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు

(మొదటిపేజీ తరువాయి)

కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామి ఇచ్చారు. స్థానిక శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ ఆనాడు ఆరు గ్యారంటీ కార్డును ప్రతి ఇంటికి పంపించి ఓట్లు అడగడం జరిగిందని దీనిని నమ్మి ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేయడం వల్ల ఇప్పుడు అధికారంలో ఉన్నామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు ఇవ్వబోతున్నమని, ఉగాది నుండి రేషన్ కార్డు పై సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు తెలియజేశారు. సల్కలా పూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామి ఇచ్చారు. ఈ ప్రాంత ప్రజలకు ఒక బ్యాంకు, ఒక నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని మంజూరు చేయాలని పార్లమెంట్ సభ్యులను కోరారు. మామిడిమాడ రిజర్వాయర్ అవుతున్నందున పర్యాటక రంగంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు కోటి రూపాయలతో ఒక హరిత హెూటల్ ను నిర్మించే విధంగా మంజూరు చేయాలని మంత్రిని కోరారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ నాలుగు సంక్షేమ పథకాలకు అర్హులైన వారిని గుర్తించడానికి గ్రామ సభ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇటీవల జరిగిన రైతు రుణమాఫీ లో సల్కలాపూర్ గ్రామ పంచాయతీకి 300 మంది రైతులకు 1.94 కోట్ల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. రైతు భరోసా లో ఎకరానికి సంవత్సరానికి 12 వేల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని, అది వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ చదివే జాబితా తుది జాబితా కాదని అర్హత ఉండి పేర్లు లేకుంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, ఆర్డీఓ సుబ్రమణ్యం, ప్రత్యేక అధికారి సుధీర్ రెడ్డి, తహసిల్దార్, ఎంపీడీఓ, సింగిల్ విండో డైరెక్టర్ సాయి చరణ్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు .

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తాం



**అచ్చంపేటమేజర్‌న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మూడవత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన గ్రామసభలో గురువారం అచ్చంపేట మండల పరిధిలోని బుడ్డ తండా లో ఏర్పాటుచేసిన గ్రామసభలో ముఖ్యఅతిథిగా యూత్ కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభల్లో నిజమైన అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందుతాయని ప్రభుత్వ సంక్షేమ పథకాల అమల్లో ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజాపాలనలో గ్రామసభలో అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, వంటి సంక్షేమ పథకాలు అందిస్తామని అన్నారు.

## పేట 15 వార్డులో ప్రజాపాలన



**నారాయణ పేట జిల్లా ప్రతి నిధి మేజర్ న్యూస్ :** పట్టణంలోని 15 వార్డులో గురువారం వార్డు సభ నిర్వహించారు ఈ సందర్భంగా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లు రైతు భరోసా పై అధికారులు జ్యోతి లిస్టులో వచ్చిన పేర్లను చదివి వినిపించారు లిస్టులో పేరు లేనివాళ్ళు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలన్నారు ఈ సందర్భంగా వార్డు సభ్యులు రాజేశ్వరి అదేవిధంగా వార్డు కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కోనం గేరీ జనార్ధన్ మాట్లాడుతూ కార్డులు రానివారు ఇళ్లు రానివారు బెంగ పడకుండా మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందే అనుసుయ బండి వేణు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొనం గేరి హన్మంతు వెంకటేష్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ప్రజల రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - ఏఐసీసీ ఇంచార్జ్, తెలంగాణ శ్రీ. విశ్వనాథన్. దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి






**దేవరకద్ర మేజర్ న్యూస్ :** ప్రజల రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వా లక్ష్యమని ప్రతి ఒక్క అర్హులకు అన్ని పథకాలు అందుతా యని. ఇది ప్రజా పాలన ప్రజల పాలన అని. ఏఐసిసి ఇన్చార్జి తెలంగాణ. విశ్వనాథన్. మరియు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. టీపీసీసీ ఆర్గనైజర్ సెక్రెటరీ అరవింద్ కుమార్ రెడ్డి.అన్నారు. ఈ సందర్భంగా కౌకుంట్ల మండల్ పేరూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా .ఎమ్మెల్యే జియంఆర్. మధుసూదన్ రెడ్డి. ఏఐసీసీ ఇన్చార్జి తెలంగాణ. విశ్వనాథన్. హాజరై మాట్లాడారు.గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తి కట్టుకుంటూ.ఒక్కొక్కటిగా ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుంది.అని ఒక్క పేరూర్ గ్రామంలోనే రైతులకు 93 లక్షల 97594 రూపాయల రుణమాఫీ చేసాం. 259 ఇండ్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 422 కుటుంబాలకు 500 లకే సబ్సిడీ సిలిండర్ ఇస్తున్నాము.ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అధికారం చేపట్టిన 2 రోజులకే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 వందల యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ తదితర హామీలు నెరవేర్చము. రైతులకు 21 వేల కోట్లతో 25 లక్షల మంది రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశాం.అని వారు తెలిపారు.అదేవిధంగా. 26 రిపబ్లిక్ డే నాడు ఎకరానికి 6 వేల చొప్పున రైతు భరోసా వేస్తాం.బిఆర్ఎస్ పదేళ్లు చేయలేనిది ఒక్క సంవత్సరం లో చేసి చూపించాం... అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే 60000 వేల ఉద్యోగాలు ఇచ్చాము. జనవరి 26 నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 4 పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందవద్దు. .అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుంది, ఎవరికైనా అర్హత ఉండి ప్రభుత్వ పథకాలు అందని వారు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కోసం గ్రామ సభలో అప్లికేషన్ లు పెట్టుకోవచ్చు. గత పదేళ్లలో పేరూర్ గ్రామానికి చేసిందేమీ లేదు, పేరూర్ కు వచ్చిన రైతు వేదికను వేరే గ్రామానికి తరలించారు. పేరూర్ గ్రామంలో రైతు వేదిక నిర్మాణం కోసం అధికారులు ప్రపోజల్స్ తయారు చేయమని ఇప్పటికే అధికారులను ఆదేశించాము. పేరూర్ లిఫ్ట్ ను బిఆర్ఎస్ ప్రభుత్వం మధ్యలో వదిలేస్తే, పేరూర్ లిఫ్ట్ గురించి ఇరిగేషన్ మంత్రి గారితో మాట్లాడి పేరూర్ లిఫ్ట్ పనులు ప్రారంభింపజేసాం. త్వరలో పేరూర్ లిఫ్ట్ పనులు పూర్తి చేసి ఈ వాన కాలం నాటికి లిఫ్ట్ ద్వారా గ్రామానికి సాగు నీళ్లు అందిస్తాం. వారు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు పనిచేస్తున్నాం, ఆశీర్వదించండి - మన ముఖ్యమంత్రి పాలమూరు ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి గారికి అండగా ఉండండి. ఈ కార్యక్రమంలో. జిల్లా కిషన్ సెల్. నాగిరెడ్డి. జిల్లా ప్రధాన కార్యదర్శి .కిషన్ రావు మార్కెట్ చైర్మన్ కథలప్ప. కురుమూర్తి స్వామి గుడి చైర్మన్ గోవర్ధన్ రెడ్డి. కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి ఎంపీడీవో శ్రీనివాసులు ఎమ్మార్వో కృష్ణయ్య గ్రామ మాజీ సర్పంచ్. చామన్. అగ్రికల్చర్. ఏవో. శివకుమార్ .కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# ప్రజల నుండి ఎన్నిసార్లు దరఖాస్తు తీసుకుంటారు

## - టిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్



**అలంపూర్ మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రజల నుండి అధికారులు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిసార్లు దరఖాస్తు తీసుకుంటారని తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం రోజు అలంపూర్ లో ని తెలంగాణ హరిత టూరిజం లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను ఆరు గ్యారెంటీలను ప్రకటించారని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేయలేదని ఆమె ఇచ్చిన ఆరు గ్యారెంటీలో కొరకు ప్రజల నుండి ఎన్నిసార్లు స్వీకరిస్తారని ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. అభివృద్ధి సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని పేద ప్రజలకు కావాల్సింది హామీలు కాదని ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేసి రాష్ట్ర ప్రజలకు 6 గ్యారెంటీలను అమలుపరిచే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ మున్సిపల్ చైర్పర్సన్ మనోరమ ,టిఆర్ఎస్ యువ నాయకులు కిషోర్ పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతి పేదకు సంక్షేమ పథకాలు - మాజీ మార్కెట్ చైర్మన్ బండి వేణుగోపాల్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపట్టిన సంక్షేమ పథకాలలో అర్హత ఉన్న ప్రతి పేదవారికి అందేలా చేసేందుకే ప్రజా పాలన వార్డు సభ నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. గురువారం 15వార్డ్‌లో జరిగిన ప్రజాపాలనసభలో బండి వేణుగోపాల్ మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఇచ్చిన ఇల్లు, ఇచ్చిన రేషన్ కార్డు తప్ప ఒక్కటంటే ఒక్కటి కూడా ఇవ్వని టిఆర్ఎస్ పార్టీని బొందపెట్టిన బుద్ధి రాలేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే ఇండ్లలో చోట బడా లీడర్లో ఇండ్లలో కూర్చొని లబ్ధిదా రులను ఎన్నుకుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అర్హులను అన్యాయం చేయకుండా, ఇంటింటి సర్వే ద్వారా లబ్ధిదా రులను గుర్తించి, అది కూడా నిరంతర ప్రక్రియగా చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ గందె అనసూయ చంద్రకాంత్ ,సభ అధ్యక్షు రాలుగా వార్డ్ కౌన్సిలర్ రాజేశ్వరి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొనంగేరి హనుమంతు, ఇందిరమ్మ కమిటీ సభ్యులైన కొనంగేరి లక్ష్మి, చాకలి గంగమ్మ, కొనంగేరి జనార్ధన్, బంగ్లా వెంకటేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ నాగరాజు వార్డ్ ఆఫీసర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో... ప్రశ్నార్థకంగా పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పనులు

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పటివరకు ఎప్పుడు కూడా పాలమూరు%-%డిండి ఎత్తిపోతల చర్చ లేనే లేదని, ఈ చర్చను తప్పుదారి పట్టించే విధంగా డిండి ప్రాజెక్టుకు నీటి తరలింపు ప్రతిపాదన ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ కింద చేపట్టిన ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి ప్రాజెక్ట్‌కు నీటిని తరలిస్తే ఉమ్మడి పాలమూరు జిల్లాకు తీవ్ర అన్యా యం జరుగుతుందని, ఇక్కడి ప్రజలకు నీరు అందకుండా ఇతర ప్రాంతాలకు తరలించడం సరికాదని సూచించారు. ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని పునఃసమీక్షించుకోవాలని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పనులు రెండు దశలలో పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పనుల్లో పురోగతి లేక ఎక్కడికక్కడ పెండింగ్ లో ఉండగానే.. ఈ ప్రాజెక్టు ద్వారా నీటిని డిండి ప్రాజెక్ట్కు తరలించాలని కి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించడం ఉమ్మడి పాలమూరు జిల్లావాసుల్లో ఆందోళన నెలకొందని, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ కింద చేపట్టిన ఏదుల వీరాంజనేయ రిజర్వాయర్ నుంచి డిండి ఎత్తిపోతల పథకానికి నీటిని తరలించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ మేరకు రూ. 1,788.89 కోట్ల అంచనా వ్యయంతో అలైన్మెంట్ పనులను సైతం ఇటీవల మంత్రివర్గం ఆమోదించడం అత్యంత విచారకరమన్నారు. ప్రభుత్వం ఈ నిర్మాణ పనుల ను చేపడితే ఉమ్మడి పాలమూరు జిల్లా రైతులకు తీవ్ర నష్టం వాటిల్లనుం దన్నదని పేర్కొన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ నుంచి డిండి ఎత్తిపోతల పథకానికి నీటిని తరలించి నల్లగొండ జిల్లాలోని దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు నీటిని అందించాలనే ప్రతిపాదనలు పాలమూరు జిల్లా రైతాంగం నోట్లో మట్టి కొట్టినట్టేనని డీకే అరుణ ఈ సందర్భంగా దుయ్యబట్టారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, బిజెపి నాయకులు అశ్విన్ కుమార్, బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి, మహేశ్వరి, తమ్మలి విజయ్, ఉన్నారు.

## 26న ఎస్.జి.ఎఫ్ అండర్ 14 సాఫ్ట్ బాల్ బాల బాలికల జిల్లా జట్టుకు ఎంపికలు

**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీన జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో మధ్యాహ్నం 2:00 గంటలకు అండర్-14 సాఫ్ట్ బాల్ బాల బాలికల జిల్లా జట్లకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు మహబూబ్ నగర్ జిల్లా స్కూల్ గేమ్స్ నిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఆర్. శారద బాయ్ ప్రకటనలు తెలిపారు. ఈ ఎంపికలకు 01.01.2011. లోపు జన్మించిన క్రీడాకారులు అర్హతలు. విద్యార్థులు ఆధార్ కార్డ్ సంబంధిత పాఠశాల బోనఫైడ్ లతో వ్యాయామ ఉపాధ్యాయుడు నాగరాజ్ ను నివేదించాలని కోరారు. వివరాలకు 9959220075 నెంబర్ని సంప్రదించాలని ఆకాంక్షించారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

## కళ్యాణనగర్ తాండాను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న కళ్యాణ్ నగర్ తండాను గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాలని నారాయణ పేట ఎమ్మెల్యే పర్నికా రెడ్డికి కాంగ్రెస్ నాయకులు రవి నాయక్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, 700 జనాభా గల గిరిజన తండాను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని తెలియజేశారు. రేషన్ బియ్యం కి వెళ్లాలంటే వృద్ధులు, గిరిజనులు పాదయాత్రతో ప్రస్తుతం ఉన్న గ్రామపంచాయతీకి వెళ్లవలసి వచ్చిందని తెలిపారు. కళ్యాణ నగర్ తండా ను నూతనంగా గ్రామపంచాయతీ ఏర్పాటు చేస్తే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని ఆయన కోరారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నాయకులు, సంపత్ కుమార్, సందీప్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ వర్ధన్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్:** హైదరాబాద్ గాంధీ భవన్ లో యువజన కాంగ్రెస్ మొదటి రాష్ట్ర కార్యవర్గ సమావేశం యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జాకిడి శివ చరణ్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ఇన్చార్జులు సురభి దివెది , కలిద్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, జిల్లా అధ్యక్షులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర,జిల్లా,అసెంబ్లీ, మండల కమిటీ ప్రమాణ స్వీకారం ఫిబ్రవరి మొదటి వారంలో హైదరాబాదులో జరగనుందని ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,మంత్రులు మరియు ఎమ్మెల్యేలు పాల్గొంటారు. యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోకొన్ని సంవత్సరాల నుండి యువజన కాంగ్రెస్ లో కష్టపడి పనిచేసిన వారికి పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ కోసం పని చేసే వారికి ప్రాధాన్యం ఇచ్చేలా చూడాలని రాష్ట్ర అధ్యక్షుడు మరియు రాష్ట్ర ఇంచార్జిలను కోరడం జరిగింది.

## రెండు లక్షల రుణమాఫీ పై స్పష్టమైన ప్రకటన చేయాలి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం రైతులకు ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీ పై రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారు మార్చి లో షెడ్యూల్డు ప్రకటించి వారికి రుణమాఫీ చేస్తాం అని ప్రకటించడం చాలా సంతోషం అని జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా అన్నారు.రెండు లక్షల లోపు కూడా చాలా మందికి కాలేదు. రెండు లక్షల పైన ఉన్న వారికి అసలే కాలేదు.కావున మంత్రి గారు రుణమాఫీ కానీ వారికి మాఫీ చేస్తాం అంటే రెండు లక్షల లోపు మిగిలిన వారికా లేదా రెండు లక్షల పైన ఉన్న వారికి కూడా నా అనే సందేహం రైతులలో ఉంది కావున స్పష్టమైన ప్రకటన చేయాలని వారు కోరారు.రెండు లక్షల పైన ఉన్న రైతులు బ్యాంక్ కు వెళ్లి పైన డబ్బులు కడుతాం అంటే బ్యాంక్ వారు మాకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు లేవు అని అంటున్నారని తెలిపారు.ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు రెండు లక్షల పైన ఉన్న రైతులకు పైన ఉన్న డబ్బులు బ్యాంక్ లో కట్టించుకొని మిగిలినవి రుణమాఫీ చేస్తాం అని ముఖ్యమంత్రి మరియు మంత్రులు స్పష్టంగా చెప్పి బ్యాంక్ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసి పైన ఉన్న డబ్బులు కట్టించుకుంటే రైతులకు రెండు లక్షల పైన రుణమాఫీ అవుతుందని నమ్మకం కలుగుతుందని అన్నారు.బ్యాంకులలో రెండు లక్షలపైన రుణం తీసుకున్న రైతులకు కూడా రుణమాఫీ చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థుల ఉన్నతికి చేయుతనిస్తాం

### - పాలెం పూర్వ విద్యార్థుల సేవాసమితి కార్యదర్శి మోహన్ బాబు - విద్యార్థులకు చెక్కులు పంపిణీ



**బిజినపల్లి మేజర్ న్యూస్:** విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి పాలెం పూర్వ విద్యార్థుల సేవాసమితి ఎల్లప్పుడూ చేయూతనిస్తుందని పాలెం పూర్వ విద్యార్థుల సేవాసమితి కార్యదర్శి మోహన్ బాబు అన్నారు.బిజినపల్లి మండలంలోని పాలెం శ్రీ వేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ (అటానమస్) కళాశాలలో గురువారం పాలెం పూర్వ విద్యార్థుల సేవాసమితి ఆద్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాములు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై గత విద్యా సంవత్సరం వివిధ కోర్సులలో ఉత్తమ కనబరిచిన విద్యార్థులకు మరియు ఎంట్రెన్స్ పోటీ పరీక్షల్లో సెంట్రల్ యూనివర్సిటీ లో స్థానం సంపాదించుకున్న విద్యార్థులకు చెక్కులను అందజేసి అభినందించడం జరిగింది. అంతకు ముందు విద్యార్థులకు కబడ్డీ,కో.కో, పరుగుపందెం, చెస్, క్రికెట్ పోటీలతో పాటు వ్యాసరచనం, పద్యపఠనం, వచన పఠనం పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. పాలెం పూర్వ విద్యార్థుల సేవాసమితి కార్యదర్శి మోహన్ బాబు మాట్లాడుతూ గత 60 సంవత్సరాలుగా కళాశాల విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నామని, ఇకముందు కూడా ఈ పద్ధతిని కొనసాగిస్తామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాములు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించినచో ఉన్నత ఫలితాలను సాధించవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజ, లైబ్రేరియన్ వర్కాల శ్రీనివాస్, అధ్యాపకులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ సుష్మ,శివ, డాక్టర్ రాధా కుమారి, డాక్టర్ స్వప్న, డాక్టర్ నాగలింగం, వెంకటేష్, రవికుమార్, రమేష్, మనోజ్ కుమార్, యాదగిరి, మహేశ్వర్, ప్రకాష్, ప్రవళిత, రమ్య పాల్గొన్నారు.

## జహంగీర్ పీర్ల దర్గా ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న అడ్డాకుల మండల మాజీ జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి



**అడ్డాకుల, మేజర్న్యూస్:** మండలపరిధిలోని పెద్దమునగల్ చెడ్ గ్రామ శివారులో గల జహంగీర్ పీర్ల దర్గా ఉర్సు ఉత్సవాలలో మండల మాజీ జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రతి ఏటా కులమతాలకతీతంగా మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ఉర్సు ఉత్సవాలను అడ్డాకుల పరిసర గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దర్గా ఉర్సు ఉత్సవాలలో పాల్గొన్న వారిలో మాజీ ఎంపీటీసీ చంద్రయ్య, హజరత్ బాబు, రాజు, రఘు సాగర్, వెంకటేశ్ సాగర్, శ్రీధర్ రెడ్డి, బ్రహ్మయ్య, యుగంధర్, వెంకటేష్, ప్రవీణ్, టిల్లు తదితరులు ఉన్నారు.



**మహబూబ్నగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ**

**నూతన అధ్యక్షుని ఎన్నికల నోటిఫికేషన్**

తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ. నియమావళి ప్రకారం 2025-2026 సంవత్సరములకు గాను ఎన్నికల నోటిఫికేషన్

| | |
|---|---|
| తేదీ 28-1-2025 మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు | వక్తిగతముగా నామినేషన్ ఫారం తీసుకొనుట మరియు తిరిగి సమర్పించుట |
| మధ్యాహ్నం 2 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు | నామినేషన్ల పరిశీలన అనంతరం నికర జాబితా ప్రకటన |
| 29-1-2025 బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు | ఉపసంహారణలు అనంతరం నికర జాభితా ప్రకటన |
| తేదీ 10-2-2025 సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు | పోలింగ్ |
| మధ్యాహ్నం 3 గంటల నుండి | కౌంటింగ్ అనంతరం ఫలితాల ప్రకటన |

**స్థలం :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం జడ్చర్ల

**జిల్లా అధ్యక్షుడిగా పోటీ చేయుటకు అర్హతలు :**

1)5 సంవత్సరముల నుండి మహాసభ జీవిత సభ్యునిగా ఉండవలెను
2)రాష్ట్ర మహాసభ కార్యవర్గములో గాని జిల్లా కార్యవర్గంలో గాని రెండు పర్యాయాల కాలం పని చేసి ఉండవలెను లేక మండల, పట్టణా సంఘము అధ్యక్షునిగా రెండు సంవత్సరములు పని చేసి ఉండవలెను పట్టణా సంఘము అనగా నగర పంచాయతీ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధి లో కనీసం 1000 మంది సాధారణ సభ్యులు కలిగి ఉండవలెను
3) ప్రస్తుత జిల్లా జనరల్ కౌన్సిల్ సభ్యునిగా రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సభ్యునిగా అయి ఉండవలెను
4) ప్రస్తుత మండల / పట్టణా అధ్యక్షునిగా పదవిలో ఉండరాదు
5)జిల్లా అధ్యక్షుడిగా ఇంతకు ముందు 2 పర్యాయములు చేసి ఉండరాదు
6) ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (IVF) లో మరియు వరల్డ్ ఆర్య వైశ్య మహాసభ (Wam) లో పదవి లో ఉన్నవారు పోటీ చేయరాదు
7) నాన్ రిఫండబుల్ నామినేషన్ ఫీజ్ 5000 చెల్లించవలెను
8) నీతి బాహ్యమైన నడవడిక కలవారు చట్టవిరుద్ధంగా అసంగీక కార్యకలాపాలలో పాల్గొని క్రిమినల్ కేసులలో ఆరు మాసములు తగ్గకుండా మరియు కోర్టులో ఇన్సల్వెంట్గా ప్రకటించామని పిటిషన్ దాఖలు చేసి పెండింగ్లో ఉన్న వారు ఇన్సల్వెంట్గా కోర్ట్ చేత నిర్ణయించబడినవారు మరియు ఇన్సల్వెంట్ గా విముక్తి పొందని వారు (అన్ డిచ్చార్జ్ ఇన్సల్వెంట్ ) మరియు మతి స్తిమితము లేనివారిగా కోర్ట్ నిర్ణయింపబడిన వారాలకు ఏ పదవులకు అర్హత లేదు

**పాలాది రామ్మోహన్, అధ్యక్షులు, మహబూబ్నగర్ జిల్లా ఆర్య వైశ్య మహాసభ. 9848040141**





**IN THE COURT OF THE HON'BLE III-ADDL. JUNIOR CIVIL JUDGE AT :: MAHABUBNAGAR**

I.A. No. 568 of 2021
In
O.S. No. 287 of 2021

Between:
Mohammed Hidayath Shareef @ Hidayathullah Shareef and others
...Petitioners / Plaintiffs
And
Mohammed Khasim Shareef and others
...Respondents / Defendants

**NOTICE**

To
1. Smt. Zaheda Begum W/o late Mohammed Ismail Shareef, aged 58 years, Occ: House hold,
2. Mohd. Ajmeer Sharee S/o late Mohammed Ismail Shareef, aged 39 years, Occ: Pvt.Employee,
3.Smt. Asra Begum W/o Mohammed Shams Sabrez, D/o late Mohammed Ismail Shareef, aged 31 years, Occ; House hold,
4.Smt. Asma Begum W/o Mohammed Yunus, D/o late Mohammed Ismail Shareef, aged 29 years, Occ; House hold,
5.Smt. Salma Begum W/o Zubair, D/o late Mohammed Ismail Shareef, aged 27 years, Occ; House hold,
All are R/o H.No. 1-68, Yanmangandla Village, Nawabpet Mandal, Mahabub nagar District.

**Respondents / Defendant Nos. 2, 4, 6 to 8**

Whereas the petitioners / plaintiffs have filed the above I.A. NO. 568/2021 for not to alienate the suit schedule property against you and other respondents / defendants before the Hon'ble III-Addl. Junior Civil Judge Court, Mahabubnagar. And the said I.A. is posted to 10-02-2025 for your appearance before the above said court. So you are hereby instructed to appear on 10-02-2025 at 10.30 am either in persons or through your authorized agent before the Hon'ble III-Addl. Junior Civil Judge Court, Mahabubnagar, failing which, the matter will be decided in your absence basing on the record available on record.

(By the order of the Hon'ble III-Addl.Junior Civil Judge, Mahabubnagar)

**JAVID ALI Advocates**
**TS/4680/1999 D.No.7, 2nd floor, K.S. Super Mart, Near Bright School Vijayanagar colony, Street No.7, Marlu,Mahabubnagar.**
**Cell No. 9441016197**
**Email:javid9441016197@gmail.com**





**IN THE COURT OF THE HON'BLE III-ADDL. JUNIOR CIVIL JUDGE AT: MAHABUBNAGAR**

O.S. No. 287 of 2021

Between:
Mohammed Hidayath Shareef @ Hidayathullah Shareef and others
... Plaintiffs
And
Mohammed Khasim Shareef and others
..Defendants

**NOTICE**

To
1.Smt. Zaheda Begum W/o late Mohammed Ismail Shareef, aged 58 years, Occ: House hold,
2.Mohd. Ajmeer Sharee S/o late Mohammed Ismail Shareef, aged 39 years, Occ: Pvt. Employee,
3.Smt. Asra Begum W/o Mohammed Shams Sabrez, D/o late Mohammed Ismail Shareef, aged 31 years, Occ; House hold,
4.Smt. Asma Begum W/o Mohammed Yunus, D/o late Mohammed Ismail Shareef, aged 29 years, Occ; House hold,
5.Smt. Salma Begum W/o Zubair, D/o late Mohammed Ismail Shareef, aged 27 years, Occ; House hold,
All are R/o H.No. 1-68, Yanmangandla Village, Nawabpet Mandal, Mahabubnagar District.

**...Defendant Nos. 2, 4, 6 to 8**

Whereas the plaintiffs have filed the above suit against you and other defendants for partition and separate possession with an interim injunction in respect of the suit schedule property before the Hon'ble III-Addl. Junior Civil Judge Court, Mahabubnagar. And the said suit is posted to 10-02-2025 for your appearance before the above said court. So you are hereby instructed to appear on 10-02-2025 at 10.30 am either in persons or through your authorized agent before the Hon'ble III-Addl. Junior Civil Judge Court, Mahabubnagar, failing which, the matter will be decided in your absence basing on the record available on record.

(By the order of the Hon'ble III-Addl.Junior Civil Judge, Mahabubnagar)

**JAVID ALI Advocates**
**TS/4680/1999 D.No.7, 2nd floor, K.S. Super Mart, Near Bright School Vijayanagar colony, Street No.7, Marlu,Mahabubnagar.**
**Cell No. 9441016197**
**Email:javid9441016197@gmail.com**

## గ్రామ సభలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు కురువ సురేష్



ధరూర్ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఓబులోని పల్లి గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం లబ్దిదారుల ఎంపిక కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు కొనసాగుతున్న నేపథ్యంలో గ్రామ సభకు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు కురువ సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన సంక్షేమ పథకాల అర్హత జాబిత, తదితర వివరాలను పరిశీలించి ప్రజలతో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత అధికారులు కృషి చెయ్యడం జరుగుతుందని, ప్రజలకు ఎలాంటి విజ్ఞప్తులు /అభ్యంతరాలు ఉన్న సంబంధిత వ్యవసాయ, రెవిన్యూ, గ్రామ పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలియజేశారు. అనంతరం ప్రతి ఒకరు ఏమన్నా అభ్యంతరాలు ఉంటే పంచాయతీ సెక్రెటరీ గారికి ఇచ్చి పరిశీలించిన వెంటనే వాటిని అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి. ఏదైనా సమస్య వస్తే గ్రామ సభలో పరిష్కరించుకోవాలి. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వసంత్ కుమార్, మాజీ సర్పంచ్ నాగన్న, ఏఈఓ, స్పెషల్ ఆఫీసర్, ఏపీవో, చిన్న గోవింద్, మల్లన్న, గొర్ల గోవింద్, లక్ష్మన్న,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రుసుంపల్లి గ్రామానికి బస్సు ప్రారంభం



గండీడ్ మేజర్ న్యూస్: రుసుంపల్లి గ్రామానికి బస్సు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ని కోరడంతో పరిగి డిపో నుండి రుసుంపల్లి మీదుగా మహబూబ్ నగర్ వరకు బస్సును ఏర్పాటు చేసిన పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రుసుంపల్లి గ్రామ ప్రజలు అన్నారు.ఈ సందర్భంగా గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ అడిగిన వెంటనే రుసుంపల్లి గ్రామానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి బస్సు సౌకర్యం కల్పించడం అభినందనీయమని అన్నారు. గ్రామప్రజలు బస్సు సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, భీమయ్య, వడ్డే మొగులయ్య,కోట్ల మొగులయ్య, యాదయ్య, సాకలి నర్సింలు, రవి, మధరయ్య,బల్ల నర్సింలు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనతో ప్రజా సమస్యలు పరిష్కారం



కోస్గి మేజర్ న్యూస్: ప్రజా పాలనతో ప్రజా సమస్యలు పరిష్కరించబడుతా యని కోస్గి మున్సిపల్ కమిషనర్ నాగరాజు అన్నారు. గురువారం పట్టణంలోని 11వ వార్డులో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న ఆయన మాట్లాడారు వార్డు పరిధిలోని ప్రజలు తమ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామసభ ద్వారా త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. మున్సిపల్ కౌన్సిలర్ బాలేష్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు, మున్సిపల్ కౌన్సిలర్లు మాస్టర్ శ్రీనివాస్, భాను నాయక్, ఇద్రిస్,మాజీ సర్పంచ్ నాగులపల్లి నరేందర్,మాజీ వైస్ ఎంపీపీ దోమ రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోడిగంటి హరికుమార్,మేకల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బూట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే తల్లి



జడ్చర్ల మేజర్న్యూస్: జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 230 మంది విద్యార్థులకు జడ్చర్ల ఎమ్మెల్యే తల్లి , రంగారెడ్డి గూడా మాజీ సర్పంచ్ శశికళ , స్థానిక 20వ వార్డు కౌన్సిలర్ శ్రావణితో కలిసి బూట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ బూట్లను జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి తన సొంత నిధులతో సమకూర్చారని తెలిపారు. అతను ఎమ్మెల్యే కాక ముందు చెప్పులు లేకుండా పాఠశాలకు నడిచి వెళుతున్న విద్యార్థులను చూసి చెల్లించిపోయి ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు లక్ష్మి, కాంగ్రెస్ నాయకులు శ్యామ్ , ఎర్ర ఆనంద్, బత్తుల బాలు, మాజీ ఎంపిటిసి లక్ష్మమ్మ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత : డీఎస్పీ నల్లపు లింగయ్య



నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ : ప్రజల రక్షణ,భద్రత పోలీసుల బాధ్యత అని నారాయణపేట డీఎస్పీ.ఎన్.లింగయ్య అన్నారు.జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం 6 గంటల నుండి 8:30 గంటల వరకు లినారాయణపేట జిల్లా కేంద్రంలోని బాహర్ పేటలో డీఎస్పీ ఎన్ లింగయ్య గారి ఆధ్వర్యంలో మొత్తం 70 మంది పోలీసులతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించి 160 ఇళ్లను సోదా చేసి, వాహనాల పాత్రలను, ఆధార్ కార్డులను తనిఖీ చేసి ఎవరైనా కొత్త వ్యక్తులు షెల్టర్ తీసుకుం టున్నారా అనీ సరైన పత్రాలు లేని, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. సరైన పత్రాలు లేనటువంటి 35 ద్విచక్ర వాహనాలను, 02 ఆటోలను సీజ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా డిఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సెర్చ్) ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ప్రజల రక్షణ, భద్ర త పోలీస్ బాధ్యత అని అన్నారు. పట్టణ కేంద్రాల్లో , గ్రామాల్లో కొత్త వ్యక్తులు, నేర స్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కాలనీ లో యువత చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచిం చారు. కాలనీల్లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని లేదా సమ స్యలుంటే డయల్ 100 నంబ ర్ కి కాల్ చేయాలని సూచిం చారు. చాలామంది పట్టణాల నుండి గ్రామాలకు వచ్చి గ్రామాల్లో గంజాయి డ్రగ్స్ అల వాటు చేస్తున్నారని అలాంటి వారిపై నిఘా ఏర్పాటు చేయ డం జరిగిందని అన్నా రు.యువత వ్యసనాలకు బానిసకారాదని తెలిపారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహ నాలు నడిపే టప్పుడు తప్ప కుండా హెల్మెట్, సీట్ బెల్ట్ విధిగా ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసె న్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. కాలనీలో, గ్రామాల లో మరింత స్వీయ రక్షణ కొర కు సీసీ. కెమెరాలను అమర్చు కోవాలని తెలిపారు.ఈ విషయంలో పోలీసుల సహ కారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషి స్తాయని తెలిపారు. ఈకార్యక్రమంలో సిఐ శివ శంకర్, ఎస్ఐ లు వెంకటే శ్వర్లు, రాముడు, రాజు, ఏ ఎస్సై లు పోలీస్ కానిస్టే బుల్స్, మహిళా పోలీసులు, జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్న అధికారులు



అచ్చంపేట మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభల్లో భాగంగా గురువారం అచ్చంపేట పట్టణంలోని 12వ వార్డు లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో ప్రజల నుంచి సంక్షేమ పథకాల అమలకు దరఖాస్తులు స్వీకరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు కాంగ్రెస్ నేతలు ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రజా పాలన నాలుగు గ్యారంటీలతో మారుతి నగర్ 12వ వార్డులో ప్రజా పాలన జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పురపాలక చైర్మన్ శ్రీనివాసులు, గ్రంథాలయ చైర్మన్ పెద్దలు రాజేందర్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రజిత మల్లేష్, కో– ఆప్షన్ నెంబర్ షమీం కౌన్సిలర్ ఖాజాబీ ఐ ఎన్ టి సి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి మక్బుల్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు ఆరిఫ్ శేఖర్ శ్రీనివాసులు శ్రీను రమేష్ గౌడు, నరేష్, రాజు, శ్రీను, మహిళా అధ్యక్షురాలు సుశీల, పంచాయతీ సెక్రటరీ కృష్ణవేణి, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు లక్ష్మిపాల్గొన్నారు. ప్రజా పరిపాలన అంటేనే ప్రజలకు అందుబాటులో ఉండాలి ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు ఇచ్చే విధంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలి ఇండ్లు లేని నిరుపేదలందరికి కూడా ఇండ్లు ఇప్పించే విధంగా చర్యలు చేపట్టాలని,ఇది ప్రజా పరిపాలన, ఇందిరమ్మ పరిపాలన, కాబట్టి ఏ పార్టీలో ఉన్నా పర్వాలేదని,టిఆర్ఎస్ అయినా బిజెపి అయినా సీపీఎం అయిన ఇంకే పార్టీలో ఉన్నా కానీ పేదవారిని గుర్తించి పార్టీలను చూడకుండా గత ప్రభుత్వం పార్టీలను చూసింది ఆ విధంగా మనం చూడకూడదు మనము నిరుపేదల పక్షాన నిలబడాలి నిరుపేదలకు అండగా నిలవాలి నిరుపేదలకు న్యాయం జరగాలి ఆ విధంగా ఉండాలని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి, ఆశయం ఆ విధంగా అడుగులు వేస్తుందన్నారు.

# నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని మంచి ఫలితాలు సాధించాలి

### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



మక్తల్ మేజర్ న్యూస్ పదో తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించేందుకు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. గురువారం మక్తల్ నియోజకవర్గంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థినీ విద్యార్థులకు పదవ తరగతి పాఠాలు సులభంగా అర్థమయ్యేలా టూడీ, త్రీడీ యానిమేషన్, క్యూఆర్ కోడ్ కలిగిన డిజిటల్ స్టడి మెటీరియల్ ను మక్తల్ ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి సహకారంతో రూపొందించగా ఆ స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే డాక్టర్ వాకిటిశ్రీహరి, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులుతో కలిసి స్టడీ మెటీరియల్ బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలలో పదవ తరగతి చదివే విద్యార్థినీ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా రూపొందించిన స్టడీ మెటీరియల్స్ ను స్థానిక ఎమ్మెల్యే తన సొంత డబ్బులతో తయారు చేయడం ఎంతో గొప్ప విషయమని అన్నారు.నూతన సాంకేతికతో తయారుచేసిన స్టడీ మెటీరియల్ ను ప్రతి విద్యార్థి ఉపయోగించుకుని పదో తరగతిలో మంచి మార్కులు సాధించి, మెటీరియల్ అందించిన స్థానిక ఎమ్మెల్యేకు, తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి, చదివిన పాఠశాలకు, మరీ ముఖ్యంగా నారాయణపేట జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. గతేడాది పదో తరగతి ఫలితాల్లో జిల్లా ర్యాంకు రాష్ట్రంలోనే పదో స్థానంలో నిలించిందని, ఈ సారి కూడా అన్ని ప్రభుత్వ పాఠశాలలలో వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించి జిల్లా ర్యాంకును మరింత పై స్థాయికి పెంచాలని కలెక్టర్ సూచించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే పదో తరగతి విద్యార్థులకు భోజన వసతిని ఏర్పాటు చేశారు. అంతేకాకుండా స్వయంగా ఎమ్మెల్యేనే విద్యార్థులకు భోజనాన్ని వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంఈఓ అనిల్ గౌడ్, బి కే ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గందరగోళంగా మారిన గ్రామసభలు

### - సిపూర్ గ్రామంలో అధికారులను నిలదీసిన గ్రామస్తులు



నర్వ మేజర్ న్యూస్: నర్వ మండల కేంద్రంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా సిపూర్, పాతర్చేడు, నాగిరెడ్డిపల్లి, బెకర్ పల్లి గ్రామాలలో రైతు భరోసా, ఇంద్రమ్మ ఇండ్లు, ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులపై గ్రామసభ ఏర్పాటు చేయగా అధికారులు హాజరయ్యారు. గ్రామాల్లో సర్వేచేసిన, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల దరఖాస్తులను చదివి వినిపించారు. అదే విదంగ వ్యవసాయ భూముల్లో ఇండ్లు నిర్మించుకున్నటువంటి ప్రయివేట్ లేఅవుట్, గుంటల భూముల వివరాలను, గ్రామసబలో తెలిపారు, ఇందిరమ్మ ఇండ్ల పూర్తి జాబితాను గ్రామ సబలో ముందుగా చదివి వినిపించారు. సిపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితాలో పేర్ల గురించి గ్రామసభ గంద్రగోళంగా మారింది. ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా సిపూర్ గ్రామానికి మొత్తం 26 మంది జాబితాను చదివి వినిపించగా అందులో భూమి ఉన్న వాళ్ల పేర్లు ఉన్నాయని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. భూమిలేని నిరుపేదలైన మా పేరెందుకు రాలేదని, మహిళలు ఒక్కసారిగా అధికారులను నిలదీశారు. ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా కు అర్హులు కానీ వాళ్ల పేర్లు తొలగించాలని అధికారులను కోరారు. దీంతో స్పందించిన ప్రత్యేక అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ మరోసారి పూర్తి జాబితాను చదివిని విని పించగా, జాబితాలో అర్హులు కానీ వాళ్ల పేర్లు తొలగిస్తామని, అర్హులైన వారు మరల దరఖాస్తులు ఇవ్వాలని స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ తెలుపగా లొల్లి చిన్నగా సద్దు మనిగింది. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా జాబితాలో పేర్లు లేని వాళ్ళు మరల దరఖాస్తు ఇస్తే తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఆయాగ్రామాల పంచాయితీ కార్యదర్శిలు, గంగాధర్, తహసిల్దార్ మల్లారెడ్డి, ఎంపీ ఓ, ఇరిగేషన్ డిపార్ట్మెంటు సయ్యద్, అగ్రికల్చర్ ఏఈ అఖిలారెడ్డి, ఆర్ ఐ మల్లేష్, రికార్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు, జూనియర్ అసిస్టెంట్ వెంకటయ్య, జూనియర్ అసిస్టెంట్ బాలరాజ్, బాలకృష్ణ, వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల గొంతు తడిపేందుకే అమృత్ 2.0

### - మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ వెల్లడి




**ఆత్మకూర్, మేజర్ న్యూస్:** దేశంలో ఇంటింటికి మంచినీటి నల్ల కనెక్షన్లు ఇచ్చి ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకే కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 పథకం తీసుకువచ్చిందని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ వెల్లడించారు. గురువారం ఆత్మకూరు మున్సిపాలిటీ కార్యాలయం వద్ద రూ.17 కోట్ల వ్యయంతో నిర్మించనున్న అమృత్ 2.0 తాగునీటి సరఫరా పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం, అవసరాల పరిష్కారం కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా రహదారులు, అంగన్వాడి కేంద్రాలు, మహిళా సమైక్య భవనాలు, స్మశాన వాటికలతో అనేక కార్యక్రమాలు చేపడుతోందని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్, వైస్ చైర్ పర్సన్ విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శశిధర్, మున్సిపల్ కౌన్సిలర్లు అశ్విన్ కుమార్, మహేశ్వరి, మండల రామకృష్ణ, చెన్నయ్య, నాగలక్ష్మి నాగేందర్, తబుసం బేగం, పోషన్న , బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రవి కుమార్ యాదవ్, బిజెపి నాయకులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి, తమ్మలి విజయ్ తదితరులు ఉన్నారు.

## ప్రజాపాలన సభలో ఆగ్రహం వ్యక్తం చేసిన అన్నాసాగర్ గ్రామస్థులు

**దామరగిద్ద మేజర్న్యూస్:** మండల పరిధిలోని అన్నా సాగర్ గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన ప్రజా పాలన అభిప్రాయ సభలో గ్రామస్థులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. లిస్టు లో పేర్లు ఉన్నవారికి కాంగ్రెస్ పార్టీ వాళ్లకు వచ్చాయి అసలైన లబ్ధిదారుల పేర్లు లిస్టులో ఒక్కరికి కూడా రాలేదు కాబట్టి లిస్ట్ ను రద్దు చేయాలి అని గ్రామస్థులు మొత్తం తీర్మానం చేశారు. లబ్ధిదారులు లిస్ట్ పూర్తిగా రద్దు చేసి మళ్ళీ కొత్తగా సర్వే చేసి అసైన వారిని గుర్తించాలని అన్నారు. లేదంటే మా గ్రామం లో స్థానిక ఎన్నికలు రద్దు చేస్తామని ఒక్క ఓటు కూడా కాంగ్రెస్ పార్టీకి వేయమని ఆందోళన చేశారు. లిస్ట్ లో రాని వాళ్లు మళ్ళీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు అంటే గతం లో చేసుకున్న దరఖాస్తు ఎక్కడికి పోయాయి. ఇప్పటికే ఎన్నో సార్లు దరఖాస్తులు తీసుకున్నారు ఒక్కో దరఖాస్తు కు 200 ఖర్చు అవుతుందని అన్నారు. అధికారులు సమధానం చెప్పలేక సభ నుండి వెళ్లి పోయారు.

## విద్యార్థులకు బూట్లు పంపిణీ



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే తల్లి శశికళ గురువారం బూట్లను పంపిణీ చేశారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు హన్మగల వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ విజయ్, నాయకులు డి. శ్రీనివాసులు, కొంగలి యాదయ్య, మాలిక్ షాకీర్, భాస్కర్ రెడ్డి, ఖాజా, బాలు, చిట్యాల శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** జాతీయ రోడ్డు భద్రత, జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని మండల విద్యాధికారి నిజాముద్దీన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జడ్పి పాఠశాలతో పాటు ముడుమాల్, కున్సి,గుడేబల్లూర్ కేజీబీవీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం మండల స్థాయిలో వ్యాసరచన, ఉపన్యాస పోటీలతో పాటు డ్రాయింగ్ పోటీలు నిర్వహించినట్లు ఎంఈఓ తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ఓటు ఎందుకు వేయాలి, ఓటు ప్రాముఖ్యత, రహదారి భద్రత నియమ నిబంధనలు, ట్రాఫిక్ రూల్స్, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల పై పూర్తి అవగాహన కోసం వ్యాసరచన, ఉపన్యాస, డ్రాయింగ్ పోటీలు మండల స్థాయిలో నిర్వహించినట్లు తెలిపారు. ఆనంతరం మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లాస్థాయిలో నిర్వహించే పోటీలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నిజాముద్దీన్,సిఆర్పి అమీన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏ ఒక్క పేదవాడికి అన్యాయం జరిగినా సహించేది లేదు

### - పదేళ్లలో రోడ్ల కోసం బీఆర్ఎస్ ఇచ్చింది రూ.93 కోట్లు - ఏడాదిలో నేను తెచ్చింది రూ.200 కోట్లు

### - చెప్పింది చేస్తా.. చేయగలిగిందే చెప్తా.. - ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల, మేజర్ న్యూస్:** ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు మంజూరులో ఏ ఒక్క పేదవాడికి అన్యాయం జరిగినా సహించబోనని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికీ ఇళ్లు, రేషన్ కార్డులు మంజూరైయ్యేలా చూసుకోవాల్సిన బాధ్యత ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులదేనని స్పష్టం చేసారు. ప్రజాపాలనలో భాగంగా గురువారం ఏర్పాటు చేసిన గ్రామ సభల్లో అనిరుధ్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. మాట్లాడుతూ ఇప్పటికీ కూడా గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో పెంకుటిళ్లు, రేకుల ఇళ్లు, గుడిసెలు కన్పిస్తున్నాయని చెప్పారు. వీరిలో కొంత మంది ఇళ్లు లేకపోగా, మరికొంత మందికి రేషన్ కార్డులు లేవని, ఇంకొంత మందికి ఇళ్లూ, రేషన్ కార్డులు రెండూ కూడా లేవని తెలిపారు. ప్రస్తుతం అలాంటి వారందరి కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఇళ్లు లేని పేద కుటుంబాలకు ఇంటి పట్టాలు ఇవ్వడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికీ రేషన్ కార్డును కూడా అందించాలన్నారు. రేషన్ కార్డు కేవలం బియ్యం తీసుకోవడానికి మాత్రమే కాకుండా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల్లో లబ్ది పొందడానికి ప్రాతిపదికగా ఉంటోందని గుర్తు చేసారు. ఈ కారణంగానే అర్హత కలిగిన పేద కుటుంబాలకు రేషన్ కార్డు రాకపోతే వారు అన్ని విధాలుగా నష్టపోయే అవకాశం ఉంటుందని వివరించారు. అందుకే అర్హత కలిగిన పేదల్లో ఏ ఒక్కరికి కార్డు రాకపోయినా తాను సహించనని పేర్కొన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు గ్రామ సభలలో ముందుండి అర్హత కలిగిన వారందరి పేర్లు జాబితాలలో రాయించాలని సూచించారు. రాజకీయ కారణాలు, వ్యక్తిగత విబేధాల కారణంగా అర్హత కలిగిన పేదలకు అన్యాయం చేయకూడదని హితవు చెప్పారు. రాజకీయ విబేధాలు ఉంటే వాటిని ఎన్నికల సమయంలో చూసుకోవాలే తప్ప సంక్షేమానికి ముడి పెట్టకూదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తమ పార్టీకి ఓటు వేస్తేనే ఏ పథకమైనా ఇస్తామని ప్రజలను బెదిరించారని, కేవలం రాజకీయ కారణాలతో ఎంతో మంది అర్హులకు అన్యాయం చేసారని విమర్శించారు. తమ ప్రజా ప్రభుత్వంలో అలాంటి వివక్ష ఉండదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇప్పటి వరకూ రేషన్ కార్డులు, ఇళ్లు ఇవ్వలేదని బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలు సరికాదని చెప్పారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ నుంచే దీనికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైయిందని అనిరుధ్ రెడ్డి వివరించారు. పదేళ్ల టీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జడ్చర్ల నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణాలకు ఇచ్చింది రూ.93 కోట్లు కాగా, ఏడాది కాలంలోనే తాను తీసుకొచ్చింది రూ.200 కోట్లు అని ప్రస్తావించారు. జడ్చర్లకు రావాల్సిన రూ.30 కోట్ల ముడా నిధులను తమ కమీషన్ల కోసం మహబూబ్ నగర్ కు మళ్లించి, జడ్చర్లకు తీరని ద్రోహం చేసిన మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికీ, బీఆర్ఎస్ నేతలకూ అభివృద్ధి సంక్షేమంపై మాట్లాడే అర్హత లేదని ధ్వజమెత్తారు. ప్రస్తుతం మంజూరైన ముడా నిధులలో గతంలో లక్ష్మారెడ్డి కారణంగా నష్టపోయిన గ్రామాలకు ప్రాధాన్యతనిస్తున్నామని వివరించారు. జడ్చర్ల మండలంలోని నస్రుల్లాబాద్ చెరువు కట్టను నీటిపారుదల శాఖ నిధులతో మినీ ట్యాంక్ బండ్ గా మారుస్తామని హామీ ఇచ్చారు. తమకు ఏం కావాలో ప్రజలు అడిగితే అది తాను చేయగలనోలేదో చెబుతానని, చేస్తానని మాట ఇస్తే ఖచ్చితంగా చేసి తీరుతానని చెప్పారు. తాను చేయలేని పనులు చేస్తానంటూ బూటకపు హామీలు ఇవ్వనని అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు. గురువారం ఆయన జడ్చర్ల మండలంలోని నస్రుల్లాబాద్, మల్లెబోయినపల్లి, జడ్చర్ల మున్సిపాలిటీలోని నిమ్మబావిగడ్డ తదితర ప్రాంతాల్లో జరిగిన గ్రామ, వార్డు సభలలో పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తులు ఏమైంది? అంటూ గ్రామ సభలలో ప్రజలు ఆగ్రహం

### - అధికారుల నిలదీతల మధ్య గ్రామ సభలు నిర్వహణ



**దామరగిద్ద మేజర్ న్యూస్:** మండల పరిధిలోని వత్తు గుండ్ల తాండా, ఆయా గ్రామాల్లో అధికారులు గురువారం ప్రజాపాలనలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రామ సభలు రసాభాసగా మారాయి. ఈ సందర్భంగా గ్రామసభలో గతంలో సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న లబ్దిదారుల లిస్ట్ ను అధికారులు గ్రామస్తులకు చదివి వినిపించారు. దీంతో గ్రామస్తులు తమ పేర్లు రాలేదని అనర్హుల పేర్లు వచ్చాయని, భూస్వాములకే, ధనవంతులకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వారి పేర్లు వస్తున్నాయని అధికారులను ప్రశ్నించడంతో గందరగోళం నెలకొన్నది. దీంతో అధికారులు అర్హులు ఎవరైనా ఉంటే రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. గతంలో ప్రజ పాలనలో అన్ని పథకాలకు ధరఖాస్తు చేసుకున్నాము.వాటి సంగతి ఏమైంది అందులో మహా లక్ష్మి గ్యాస్ సిలిండర్ సబ్సిడీ ,రైతు భరోసా పెన్షన్ కు ధరఖాస్తు చేసుకున్నాం ,ఇంతవరకు ఏ పథకం అందాలేదు. మళ్ళీ మళ్ళీ జిరాక్స్ లంటూ ఇబ్బంది పెట్టడం సరిదాన్నారు.అనంతరం అయా గ్రామ నాయకులు నచ్చ చెప్పే ప్రయత్నం చేశారు. అయినా వినకుండా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ జ్యోతి ,వ్యవసాయాధికారి మనిచందర్ ,ఆర్ ఐ బాల్ రాజు, గ్రామ వ్యవసాయ అధికారి గోపాల్ ,గ్రామ పంచాయతీ కార్యదర్శి హన్మంతు నాయక్ , నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామసభలలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** గురువారం రోజు శ్రీరంగాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర మరియు మండల పరిధిలోని శేరుపల్లె గ్రామం లో ప్రభుత్వ అధికారులు నిర్వహించిన గ్రామసభలలో ముఖ్యఅతిథులుగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మరియు శ్రీ రంగాపూర్ మండల తహసీల్దార్ మురళీధర్ గౌడ్ ,మండల ఎంపీడీఓ రవి నారాయణ డి డబ్ల్యూఓ సుధారాణి, పెబ్బేరు మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, పెబ్బేరు మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరిరాజు, మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి , మండల ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెగా రెడ్డి మాట్లాడుతూ జనవరి 26 వ తేదీన అమలు చేయబోయే ఈ నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి నిజమైన అర్హులను గుర్తిస్తారని, ఇది నిరంతర ప్రక్రియ అని ఎవరు అధైర్యపడొద్దని, ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకొని వారు ఉంటే కచ్చితంగా దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ నాయకులు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల తహసీల్దార్ మురళీధర్ గౌడ్, ఎంపీడీఓ రవి నారాయణ,డి డబ్ల్యు ఓ స్పెషల్ ఆఫీసర్ సుధారాణి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి రాజు, మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు కురుమన్న, మండల ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, శ్రీ రంగాపూర్ మాజీ సర్పంచ్ కురుమయ్య, మండల కాంగ్రెస్ నాయకులు మేకల వెంకటయ్య, నాగరాజు సాగర్, నాగరాల శివ మరియు తెరాస సీనియర్ ఉద్యమ నాయకులు జె పర్వతాలు, మరియు తెరాస మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక పునరాలస పథకం కింద దివ్యాంగులకు స్వయం ఉపాధి

### - నాన్ బ్యాంకు లింకేజీ యూనిట్లో కొరకు కలెక్టర్ ఆదేశాల కొరకు దరఖాస్తులు

**అలంపూర్ మేజర్న్యూస్:** 2024-25 సంవత్సరానికి గాను ఆర్థికపునరావాస పథకం ద్వారా దివ్యాంగులకు స్వయం ఉపాధి కింద చేతివృత్తులు, కుటీర పరిశ్రమలు పెట్టుకొనుటకు గాను నాన్ బ్యాంకు లింకేజ్ యూనిట్లు కొరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారి సునంద ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల దివ్యాంగులు హెచ్ టి టి పిఎస్ . టీఎస్ ఓబి ఎంఎంఎస్ . సిజిజి. జిఓవి. ఐ ఎన్ వెబ్సైట్ నందు ఈనెల 23 నుంచి ఫిబ్రవరి 2 వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని, వీటితో పాటు సదరం సర్టిఫికెట్, వయసు ధ్రువీకరణ పత్రం, ఆధార్, విద్యా, కులం, ఆదాయ ధ్రువీకరణ, బ్యాంకు పాస్ బుక్ మొదలైన పత్రాలను అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ పథకానికి అర్హులుగా దివ్యాంగత్వం కనీసం 40% శాతం పైనే ఉండి, 21- 55 సంవత్సరాలు లోపు వారై, వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాలలో 1.5 లక్ష లకు, పట్టణ ప్రాంతాల్లో 2.00 లక్షల లోపు వారు అర్హులని తెలిపారు. ఏమైనా సందేహాలు ఉన్నచో ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించగలరు. అంతేకాకుండా గతంలో సబ్సిడీ మరియు లోను మంజూరు నిమిత్తం దరఖాస్తు చేసుకొని మంజూరు కాని పెండింగ్ దరఖాస్తుదారులపై వెబ్సైట్ లింక్ ద్వారా మరల కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు కలెక్టర్ కార్యాలయం, జిల్లా సంక్షేమ అధికారి మహిళ శిశు దివ్యాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ, %+%-33, నందు పని వేళల్లో సంప్రదించగలరని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుక



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో గురువారం తెలుగుదేశం పార్టీ కార్య కర్తల సంక్షేమ నిధి,కన్వీనర్ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహం దగ్గర కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా టిడిపి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ కమిటీ మెంబర్ రాముల యాదవ్ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిసారిగా నారా లోకేష్ బాబు కార్యకర్తలకు సంక్షేమ నిధి అనేది ఏర్పాటు చేసి విద్యకు, వైద్యానికి అదేవిధంగా కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణిస్తే వారిని ఆదుకోవడానికి సంక్షేమ నిధి ద్వారా ఆర్థిక సాయం చేసి వారి కుటుంబాలను ఆదుకోవడం జరిగింది. రెండు తెలుగు రాష్ట్రాలలో ఒక కోటి యాభై ఐదు వేలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ 3 వ తరానికి ఒక దిక్సూచిగా నిలుస్తాడని ఆశాభావం వ్యక్తంచేశారు.తెలంగాణ లోను ,ఆంధ్ర ప్రదేశ్ లోను నాయకులు ఎంతోమంది ఎగతాళి చేశారు కానీ యుగళం పాదయాత్ర చేసి తాను నిప్పు అని నిరుపించుకున్న యువనాయకుడు శ్రీ నారా లోకేష్ అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.ఉమ్మడి మహాబుబ్ నగర్ జిల్లా పార్లమెంటు నియోజకవర్గ తరపున మరియు దామరగిద్ధ మండలం కార్యకర్తల తరపున జాతీయ ప్రధాన కార్యదర్శి గౌరవ శ్రీ నారా లోకేష్ బాబుకి జన్మదినం సందర్భంగా కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పార్లమెంటు నియోజకవర్గ హథక్ కమిటీ మెంబర్ రాములు యాదవ్, మొగులప్ప, ఈరన్న గౌడ్, కె శివ్‌రాజ్, బక్కనారాయణ, గజానంద్, వెంకటేష్, రమేష్, బసప్ప తదితరులు పాల్గొన్నారు

## కోస్గి మున్సిపల్ పై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి



**కోస్గి మేజర్ న్యూస్:** కోస్గి మున్సిపల్ పై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని పట్టణ అధ్యక్షుడు తుడుం శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ మంజుల శ్రీనివాస్, మున్సిపల్ అధ్యక్షులు బెజ్జు రాములు అన్నారు. గురువారం పట్టణంలోని 7వ వార్డు శ్రీరామ కాలనిలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన 6 గ్యారంటీలలో భాగంగా ఇదివరకే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,రూ. లకు 500 సిలిండర్, 2 లక్షల రైతు రుణమాఫీ లాంటి పథకాలు అమలు చేయడం జరిగిందని అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ,రైతు భరోసా పథకాలు తెలంగాణలో అర్హులైన ప్రతి నిరుపేదలకు పథకాలు వర్తింపజేయడం జరుగుతుందని అన్నారు.రేవంత్ రెడ్డి నియోజకవర్గం నుంచి గెలిచి తెలంగాణకు ముఖ్యమంత్రి కావడం మన నియోజకవర్గ ప్రజలు చాలా సంతోషిము తో ఉన్నారని, కోస్గి మున్సిపల్ పరిధిలో 450 కోట్ల నిధులు మంజూరు చేసి పనులకు టెండర్లు పిలవడం జరుగుతుందని తెలిపారు. కొడంగల్ నియోజకవర్గంలో ని మున్సిపాలిటీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు.అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి కి ప్రజలు బాసటగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, కౌన్సిలర్లు భానునాయక్,మాస్టర్ శ్రీనివాస్,బాలేష్,హరికుమార్, బాలరాజ్, దేవేందర్, సోమశేఖర్, సలీం, ఫిరోజ్, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు

## జిల్లాస్థాయి బాల బాలికలకు టెన్నికైట్ ఎంపికలు



**మక్తల్ మేజర్ న్యూస్** తెలంగాణ రాష్ట్ర టెన్నికైట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పిఎన్. వెంకటేష్ ఆదేశాల మేరకు, గురు వారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగాజిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని సాయి జ్యోతిఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి బాలబాలికలకు జూనియర్స్ టెన్నికాయిట్ ఎంపికలను జిల్లా ప్రధాన కార్యదర్శి బి. దీప ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుండి 100 మంది బాల బాలికలు పాల్గొన్నారు. ఈ పోటీలను జిల్లా ప్రధాన కార్యదర్శి బి. దీప, జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పిఈటి బి.గోపాలం క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు.ఈ పోటీలలో క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను ప్రదర్శించిన బాలబాలికలను రాష్ట్రస్థాయి జూనియర్స్ టెన్ని కైట్ రింగ్ బాల్ పోటీలకు ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన వారు ఈనెల 26న హైదరాబాద్ అంబర్ పేట ప్లే గ్రౌండ్ లో జరుగు రాష్ట్ర స్థాయి జూనియర్స్ టెన్నికాయిట్ పోటీలలో పాల్గొంటారని బి. దీప తెలిపారు. రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైన బాలబాలికలకు జిల్లా సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం మెడల్స్ ను అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయి జ్యోతి ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య గోపాల్ రెడ్డి, రవి శంకర్ రెడ్డి, పీఈటి రమేష్ కుమార్, పీఈటీలు స్వప్న ఎం జె పి బాయ్స్,రాకేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల తనిఖీ చేసిన డిఐఇఓ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను గురువారం నాగర్ కర్నూల్ జిల్లా డిఐఈఓ వెంకటరమణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామిరెడ్డి, లెక్చరర్స్‌తో మీటింగ్ ఏర్పాటు చేసి కళాశాలకు సంబంధించిన విద్య ప్రణాళికలను, రికార్డులను ,విద్యార్థుల హాజరు,యూనిట్ టెస్టు పరీక్షల రిజల్ట్స్ ,వార్షిక పరీక్షలకు ప్రిపరేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఇంటర్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు విద్యార్థుల సంఖ్యను పెంచడమే కాక రిజల్ట్స్ శాతాన్ని పెంచాలని డిఐఈఓ సూచించారు . కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లాలో చక్కటి విద్యను అందిస్తూ ప్రిన్సిపాల్, లెక్చరర్స్ సమిష్టి కృషితో మంచి ఫలితాలను సాధిస్తుందని భవిష్యత్తులో జరగబోయే వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆయన అన్నారు. కళాశాల కు కావలసిన సైన్సు ప్రాక్టికల్స్, మౌళిక సౌకర్యాలు, సీసీ కెమెరాలు ఏర్పాటును పరిశీలించారు. అనంతరం స్టడీ అవర్స్ లో ఉన్న విద్యార్థులతో మాట్లాడారు. కళాశాలకు రెగ్యులరుగా హాజరై, లక్ష్యం నిర్దేశించుకుని చదవాలని డిఐఈఓ వెంకటరమణ విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వేణు, సదానందం గౌడ్, మహబూబ్ అలీ, మల్లేష్ భీమేష్, రాజేష్, బాలరాజ్, శ్రీనివాస్ ,మల్లికార్జున్ పరశురాం,శ్రీనివాస్, జుబేర్ గిరిబాబు, లక్ష్మీకాంత్ సాగర్ ఉన్నారు.

## బీచుపల్లి ఆయిల్ ఫామ్ నర్సరీ కేంద్రాన్ని పరిశీలించిన ఎండి



**అలంపూర్ మేజర్ న్యూస్ :** జోగులమ్మ గద్వాల జిల్లాలోని ఎర్రవలి మండలం బీచుపల్లి లో ఉన్న ఆయిల్ ఫామ్ నర్సరీ మరియు ఆయిల్ఫామ్ నెల్లకు సంబంధించిన పనులను ఆయిల్ సేడ్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ జాస్మిన్ భాష పరిశీలించారు. గురువారం రోజు బీచుపల్లి ఆయిల్ మిల్లుకు సంబంధించిన సమాచారాన్ని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బియ్యం సంతోష్ తో మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు. ఈ సందర్భంగా ఆయిల్ మి ల్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ గురువారం జోగులంబా గద్వాల జిల్లాలోని ఎర్రవల్లి మండలం బీచుపల్లిలో గల ఆయిల్ పామ్ నర్సరీ మరియు ఆయిల్ పామ్ మిల్లుకు సంబంధించిన పనులను ఆయిల్ షెడ్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాషతో పాటు అధికారులతో కలిసి,ఆయిల్ పేడ్ మరియు ఉద్యాన శాఖ అధికారులతో ఆయిల్ పామ్ తోటల విస్తీర్ణ మరియు ఉద్యాన శాఖ పథకాలు గురించి సమీక్షించారు. బీచుపల్లి ఫ్యాక్టరీలో ఆయిల్ ఫామ్ పంట సాగుపై అవగాహన కల్పించేందుకు రైతులకు ఒక వేదిక ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఆయిల్ పామ్ పంటలతో పాటు వివిధ రకాల లాభసాటి అంతర్ పంటలపై రైతులకు అవగాహన కల్పించి అంతర్పంటలు వేసుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. తోట చుట్టూ శ్రీగంధ మొక్కలు నాటే విధంగా కృషి చేయాలని అన్నారు. అనంతరం ఆయిల్ పామ్ రైతులతో పంట సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం జిల్లాలో ఆయిల్ పామ్ సాగు, విస్తీర్ణం తదితర అంశాలపై కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ గారితో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎం.ఏ. అక్బర్, ఆయిల్ ఫెడ్ జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి. ఉద్యానవన అధికారులు ఎం.రాజశేఖర్, మహేష్ ,ఇమ్రాన, ఆయిల్ ఫెడ్ జిల్లా ఇంచార్జి వి.వెంకటేష్ , క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలి

### విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసిన మైనార్టీ వెల్ఫేర్, ఉద్యాన శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పేద విద్యార్థుల కోసం ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు మరియు ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తోడి మేఘారెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు .ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలతో పాటు అన్ని వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ డైరెక్టర్, ఉజ్జన శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష,వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి లు పేర్కొన్నారు గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎస్టి బాలికల గురుకుల విద్యాలయంలో వారు విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వసతి గృహాల్లో విద్యనభ్యసించే విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో 40% డైట్ చార్జీలను కాస్మోటిక్ చార్జీలను పెంచిందని, వీటితోపాటు నాణ్యమైన విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్బులను నిర్మిస్తోందని వారు పేర్కొన్నారు ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గంలో మైనార్టీలకు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి 43 పనుల మంజురీలను కోరుతూ, ఉద్యాన శాఖ తరపున మంజూరు చేసే తుంపర సేద్యం కు సంబంధించి 3600 యూనిట్లను మంజూరు చేయాలని కోరుతూ స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నేరుగా నివేదికలను సమర్పించారు కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అఫ్జలుద్దీన్, బీసీ సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే మెరుగైన సమాజం చట్టాలపై అవగాహన కార్యక్రమం

### - జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజని




**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** చదువుతోనే మెరుగైన సమాజం రూపుదిద్దుకుంటుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి వి. రజని అన్నారు. గురువారం వనపర్తి పట్టణం నాగవరంలో ఉన్న మహాత్మా గాంధీ జ్యోతిబాయ్ పూలే బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మైనరు పిల్లలు వాహనాలు నడపడం నేరమన్నారు. వాహనాలు నడిపేవారు లైసెన్స్, హెల్మెట్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు. మైనరు పిల్లలకు వివాహాలు చేస్తే బాధితులకు శిక్షలు తప్పవన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వివరించారు. భారత రాజ్యాంగం పై విద్యార్థులకు వివరించి ఆమె అవగాహన కల్పించారు. ఎస్సీ, ఎస్టీ వికలాంగులకు , మహిళలకు, వరద బాధితులకు మూడు లక్షల లోపు ఆదాయం ఉన్న వారందరికీ ఉచిత న్యాయ సహాయం అందుతుందని అదేవిధంగా త్వరితగతిన ఉచిత న్యాయ సహాయం పొందుటకు %చీూూూూ% టోల్ ఫ్రీ నెంబర్. 15100 కాల్ చేసి పొందవచ్చు. ఆన్లైన్లో అప్లికేషన్ పెట్టి న్యాయ సహాయం పొందవచ్చు.ఈ సందర్భంగా సఖి కేంద్రం లీగల్ కౌన్సిల్ డి .కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన పెంచుకోవాలని చదువుతోపాటు సన్మార్గంలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఎంఈఓ, పారాలిగల్ వాలంటీర్ ధర్మారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీవేణి , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తు పత్రాల కౌన్సిలర్ కాంగ్రెస్ లో చేరిక : కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే సంపత్



**అలంపూర్ మేజర్ న్యూస్ :** ఏఐసీసీ కార్యదర్శి, ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్.ఏ.సంపత్ కుమార్ నివాసంలో గురువారం రోజు మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డు తు పత్రాల కౌన్సిలర్ కురువ ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ కండువను కప్పుకున్నారు. టీపీసీసీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి ,ఐజ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాస్టర్ మధుకుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జయన్న ల ఆధ్వర్యంలో, పార్టీలో చేరడం జరిగిందని కౌన్సిలర్ తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ ,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరుకున్నారని అన్నారు. ఈసారి రాబోయే ఎన్నికలలో జోగులాంబ గద్వాల జిల్లాలోని ఉన్న అలంపూర్ నియోజకవర్గంలో అలంపూర్ వడ్డేపల్లి పైజా మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ కైవాసం చేసుకొని కాంగ్రెస్ జెండా ఎగురవేయడం జరుగుతుందని అన్నారు. అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషిచేసి తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులు మంజూరు చేసి అభివృద్ధి దిశగా తీసుక వెళ్లడమే తన ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఐజ పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తుప్పత్రాల గ్రామ వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ షాపులను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపివో గాయత్రి



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి రైతులకు అధిక ధరలకు ఎరువులు అమ్మితే డీలర్లపై కఠిన చర్యలతో పాటు లైసెన్స్ రద్దు చేస్తామని ఎంపివో గాయత్రి హెచ్చరించారు.వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపులను తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియాకు గుళికలకు కండిషన్ లేకుండా రైతులకు దుకాణదారులు విక్రయించాలని,ఎరువుల కొరత సృష్టిస్తే లైసెన్స్ రద్దు చేస్తామని అన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారం ఎరువులు, క్రిమిసంహారక మందులు విక్రయించాలని కోరారు. రైతులకు తప్పనిసరిగా రషీదు ఇవ్వాలని సూచించారు.ఎరువులు అధిక ధరలకు విక్రయించినా, కాలం చెల్లించినమందులుఅమ్మినా కఠినచర్యలుతీసుకుంటామని హెచ్చరించారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని రామ్ నగర్ కాలనీకి చెందిన బోడోల్ల కృష్ణయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబాన్ని పరామర్శించి రూపాయలు అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలను పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యక్షుడు నాగ శేషు యాదవ్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ చైర్మన్ కొంకి రమేష్ కేతపల్లి వెంకటయ్య చంద్రశేఖర్ కర్రోళ్ల శ్రీరాములు కొంకరి కృష్ణయ్య తెలుగు బాలయ్య కొంకలి మల్లేష్ యాప చెట్టు సామెల్ కొంకల రవి ల రాములు కొంకలి వెంకటేష్ శ్రీశైలం పర్వతాలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రికి ఉపాధ్యాయులు పాలాభిషేకం



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** 317 జిఓలో భాగంగా భర్త ఒక చోట భార్య ఒక చోట ఉన్న ఉద్యోగస్తులను కలిపిన ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కాబినెట్ కు మహబూబ్ నగర్ స్పాజ్ ఫోరమ్ ఆధ్వర్యంలో గురువారం పాలాభిషేకం కలెక్టర్ ఆఫిస్ ముందు నిర్వహించారు.కాబినెట్ సబ్ కమిటీ సభ్యులు దామోదర్ రాజానర్సింహా ,పొన్నం ప్రభాకర్ ,దుద్దిల్లా శ్రీధర్ బాబు ,ఎం ఎల్ సి లకు, అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో స్పాజ్ నాయకులు శోభా రాణి, స్వమ్య, సురేష్ గౌడ్, షహీన్, ఖాజాన్న, నాగరాజు మొదలగు వారు పాల్గొన్నారు.

## అమ్మవారి బ్రహ్మోత్సవాలకు మంత్రిని ఆహ్వానించిన సంపత్ కుమార్



**ఆలంపూర్ మేజర్ న్యూస్:** ఈ నెల 30 వ తేది నుంచి ఫిబ్రవరి 3 వ తేది వరకు జరగనున్న శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు మరియు శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి మహా శివరాత్రి ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ ని ,ఆహ్వానించిన ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ ఏ.సంపత్ కుమార్ మరియు జోగులాంబ అమ్మవారి దేవాలయ కమిటీ సభ్యులు, మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి సురేందర్ కుమార్ సానుకూలంగా స్పందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ అమ్మవారి బ్రహ్మోత్సవాలు తప్పనిసరిగా హాజరవుతున్నారు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కమిటీ సభ్యులు తదితరు పాల్గొన్నారు.

## మదనాపురం రైల్వే స్టేషన్లో పలు ఎక్స్ప్రెస్లు నిలుపడం కొరకు ఎంపీ అరుణకు వినతి



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనపురం మండలం నాయకులు మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పాల మూరు పార్లమెంటు సభ్యురాలు అరుణమ్మ కు మదనపురం మండల కేంద్రం రైల్వే స్టేషన్ వనపర్తి రోడ్డు లో గల పలు ఎక్స్ప్రెస్లు స్టాప్ లేనందున చుట్టుపక్కల ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. వనపర్తి జిల్లా నుండి చాలామంది ప్రజలు మదనాపురం రైల్వే స్టేషన్ కి రావడం జరుగుతుంది ఎక్స్ప్రెస్లు నిలుపకపోవడం వలన ప్రజలు నిరాశకు గురవుతున్నారు. దయచేసి మదనాపురం రైల్వే స్టేషన్లో పలు ఎక్స్ప్రెస్ రైళ్లలో ఆపవలసిందిగా ఎంపీ అరుణమ్మకు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఎంపీ అరుణమ్మ వెంటనే స్పందించి రైల్వే శాఖ మంత్రి తో మాట్లాడి త్వరలో ఎక్స్ప్రెస్ రైలు మదనాపురం రైల్వే స్టేషన్లో నిలిపే విధంగా చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మదనపురం మండల భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు కొత్తకోట భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మహాసభలను జయప్రదం చేయండి.

### - జిల్లా కమిటీ సభ్యులు జి రాజు




**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి రాజు కోరారు. గురువారం అల్లంపూర్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం పార్టీ రాష్ట్ర నాలుగో మహాసభలు ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని తెలిపారు 25న లక్షలాదిమందితో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు జిల్లాలో ఉన్న కార్మికులు కర్షకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు 26 27 28 మూడు రోజులపాటు ప్రతినిధుల సభ జరుగుతుందని గడిచిన మూడు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో జరిగిన పోరాటాలు ఆందోళన కార్యక్రమాలను సమీక్షించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేయడం జరుగుతుందని అన్నారు ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు బృందా కారత్ బివి రాఘవులు హాజరవుతున్నట్లు తెలిపారు పోస్టర్ విడుదల చేసిన వారిలో పార్టీ అల్లంపూర్ టౌన్ కార్యదర్శి వెంకటస్వామి మండల కమిటీ సభ్యులు నరసింహ నాయకులు అయ్యప్ప నాగరాజు రఫీక్ పాల్గొన్నారు.

## 10లో మెరుగైన ఫలితాలు సాధించాలి

### - జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక



**ఆలంపూర్ మేజర్న్యూస్:** 10వ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రత్యేకతలతో పాటు స్లిప్ టెస్టులు నిర్వహించాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలనుసారం గురువారం గద్వాల్ పట్టణంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు స్లిప్ టెస్ట్ నిర్వహణని ప్రభుత్వ బాలుర పాఠశాల మరియు ప్రభుత్వ బాలికల పాఠశాలను జిల్లా ఉపాధి కల్పన అధికారిణి డా,,ప్రియాంక ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి విద్యార్థి పదవ తరగతి పరిక్షలలో ఉతిర్ణత సాధించేలా మెరుగుదల కొరకు పాఠశాల యాజమాన్యం ఆంగ్లం భాష నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులకి, ప్రత్యేక పరిక్షలకు హాజరై తమ యొక్క సామర్థ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా ప్రధాన పరీక్షలలో సులభంగా ఉతిర్ణత చెందవచ్చని సూచించారు.

## అనుమానం వద్దు.. అందరికీ పథకాలు

### - ఎమ్మెల్యే చిట్టెం పర్నిక



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపట్టిన సంక్షేమ పథకాల విషయంలో అనుమానాలు వద్దని అర్హత ఉన్న ప్రతి పేదవారికి అందుతాయని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. గురువారం నారాయణపేట మండలంలోని జాజపూర్, లక్ష్మీపూర్ , బోయిన్ పల్లిలోజరిగిన ప్రజా పాలన సభ లో ఆమె మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లోనే ఇచ్చిన ఇల్లు, ఇచ్చిన రేషన్ కార్డు తప్ప ఒక్కటంటే ఒక్కటి కూడా ఇవ్వని టిఆర్ఎస్ పార్టీని బొందపెట్టిన బుద్ధి రాలేదని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే ఇండ్లలో చోట బడా లీడర్లో ఇండ్లలో కూర్చొని లబ్ధిదా రులను ఎన్నుకుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అర్హులను అన్యాయం చేయకుండా, ఇంటింటి సర్వే ద్వారా లబ్ధిదా రులను గుర్తించి, అది కూడా నిరంతర ప్రక్రియగా చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామ సభలో పాల్గొన్న జిల్లా ఎస్పీ డి.జానకి



**మహబూబ్నగర్ క్రైమ్ మేజర్ న్యూస్:** గ్రామ సభలో జిల్లా ఎస్పీ డి.జానకి పాల్గొని పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పథకాలకు లబ్దిదారుల ఎంపిక కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు కొనసాగుతున్న నేపథ్యంలో గురువారం డి.జానకి జిల్లా బాలానగర్ మండలం మందారం గ్రామ సభలో పాల్గొని గ్రామ సభల వద్ద శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా స్దానిక పోలీసులు ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు, స్దానిక బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులతో మాట్లాడుతూ జిల్లా పరిధిలోని గ్రామ సభలను సందర్శించి ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా వుండాలని పోలీసు అధికారులకుసిబ్బందికి సూచించారు. సమస్యలకు వెంటనే హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున, బాలానగర్ ఎస్.ఐ తిరుపాజి మరియు ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలో భాగంగా నేడు డ్రైవర్స్ ర్యాలీ

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలో భాగంగా నేడు పేట బస్సు డిపో నుంచి సత్యనారాయణ చౌరస్తా వరకు డ్రైవర్స్ ర్యాలీ నిర్వహించబడునని డిపో మేనేజర్ లావణ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే మధ్యాహ్నము 12 గంటలకు డిపో యందు ప్రమాద రహిత డ్రైవర్లకు సన్మాన కార్యక్రమం జరుపబడును ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరవుతున్నారని అన్నారు

## భర్త పై దాడి చేసిన భార్య

### - చికిత్స పొందుతూ మృతి

### - ఘటన స్థలాన్ని పరిశీలించిన సిఐ నాగార్జున



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** భార్య దాడిలో భర్త మృతి చెందిన సంఘటన కల్వకుర్తి పట్టణంలో చోటుచేసుకుంది. శుక్రవారం ఎస్సై మాధవరెడ్డి తెలిపిన వివరాలు పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీకి చెందిన కప్పేర లక్ష్మణ్( 42) భార్య, ఇద్దరు కుమారులతో కలిసి నివాసం ఉంటున్నారు. బుధవారం అర్ధరాత్రి కుటుంబ విషయంలో గొడవపడి భార్య మస్తానమ్మ భర్త లక్ష్మణ్ ను క్షణికావేశంలో రోకలిబండతో తలపై కొట్టగా రక్త గాయం అయింది. మహబూబ్ నగర్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం లక్ష్మణ్ చనిపోయినట్లు ఎస్సై తెలిపారు. కప్పేర రామస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సంఘటన స్థలాన్ని సిఐ నాగార్జున పరిశీలించారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

## - అదనపు కలెక్టర్ మోహన్ రావు



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా ఈనెల 21 నుండి24వరకు తెలం గాణ వ్యాప్తంగా గ్రామసభలు జరుగుతున్నాయి.గురువారం మండల పరిధిలోని చౌదూర్,దేపల్లి గ్రామసభలలో మహబూబ్ నగర్ జిల్లా అదనపు కలెక్టర్ మోహన్ రావు చౌదూర్ గ్రామసభకు, జిల్లా మాజీ డిసిసి అధికార ప్రతినిధి దుష్యంత్ రెడ్డి దేపల్లి గ్రామ సభకు హాజరై, మాట్లాడుతూ రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులైన వారందరికీ పథకాలు వర్తిస్తాయని, అని వార్య కారణాలవల్ల పథకాల జాబితాలో అర్హులైన వారి పేర్లు రానట్లయితే గ్రామసభలలో తమ యొక్క ఆర్జీలు పెట్టుకోవచ్చని పేర్కొన్నారు, నవాబుపేట్ తహసిల్దార్ శ్రీనివాసులు,మండల మార్కెట్ కమిటీ చైర్మన్ హర లింగం,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామచంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు దేపల్లి వెంకటేష్ గౌడ్,కొల్లూరు వాసు యాదవ్,రవీందర్ రెడ్డి, ఎరుకలి రాము, నరేష్, గోపాల్ యాదవ్, ఆర్ఐ ప్రవీణ్ కుమార్,ఏవో ఆనంద్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పారిజాత, దేపల్లి పంచాయతీ కార్యదర్శి తాజుద్దీన్,ప్రభుత్వ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

## -అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



**జడ్చర్ల మేజర్ న్యూస్:** నిరుపేదలందరికీ ప్రభుత్వం అందించే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర సంక్షేమ పథకాలు అందిస్తామని మహబూ బ్నగర్ అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు వార్డు సభకు ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడారు. రేషన్ కార్డు, ఇల్లు పూర్తిగా లేని వాళ్లకు కచ్చితంగా ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డు మంజూరు చేస్తామన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ చైతన్య చౌహాన్ మాట్లాడుతూ రేషన్ కార్డుల కోసం 200 పైచిలుకు, ఇందిరమ్మ ఇండ్ల కోసం 113 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.లక్ష్మారెడ్డి, స్థానిక కౌన్సిలర్ చైతన్య చౌహన్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బెంజిమెన్, గోపాల్, శేఖర్, నీలవేణి , కిషన్, మహేష్, వెంకటేష్ , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి టౌన్ మేజర్న్యూస్:** వనపర్తి పానగల్ రోడ్డు 7వ వార్డులో మరణించిన చీర్ల ఆంజనేయులు కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వనపర్తి పట్టణంలో పాన్ గల్ రోడ్డు 7 వ వార్డుకు చెందిన చీర్ల ఆంజనేయులు ఈ రోజు మరణించడం జరిగింది స్థానిక కౌన్సిలర్ నక్క రాములు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్ వార్డు నాయకులు అందరు కలిసి మరణించిన చీర్ల ఆంజనేయులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు

# విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసిన జిల్లా కలెక్టర్

## -పదవ తరగతిలో 10/10 సాధించిన ప్రతి విద్యార్థికి మొబైల్ ఫోన్ - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్న్యూస్:** మెనూ ప్రకారం నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కొల్లాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి సహపంక్తి మధ్యాహ్న భోజనం చేశారు. కలెక్టర్ విద్యార్థులతో మమేకమై భోజనం చేయడమే కాకుండా, వారి అభ్యాస పరిస్థితులను తెలుసుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వడం, వారి సమస్యలు తెలుసుకోవడం ద్వారా, ఆచరణాత్మక పరిష్కారాలను సూచించినారు. అంతేకాకుండా, భోజనం తయారుచేసే సిబ్బందిని వ్యక్తిగతంగా ప్రశంసించడం ద్వారా వారు చేసే సేవకు గౌరవం చూపించారు. విద్యార్థుల కోసం ప్రతిరోజూ రుచికరమైన మరియు పోషకమైన భోజనం అందించాల్సిందిగా వంట సిబ్బందిని ప్రోత్సహించడం, ముఖ్యంగా పదో తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించే విద్యార్థులకు మొబైల్ ఫోన్ బహుమతిగా అందజేస్తానని హామీ ఇచ్చి, విద్యార్థులలో మెరుగైన ఫలితాలు సాధించడానికి ప్రేరణను కలిగించారు. విద్యార్థులకు మంచి ప్రోత్సాహాన్ని, వారు కృషి చేయడానికి, ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఉపయోగపడుతుందన్నారు. కలెక్టర్ విద్యార్థులకు కష్టపడి చదువుకోవడం ద్వారా తమ కుటుంబానికి, పాఠశాలకు, మరియు కొల్లాపూర్ ప్రాంతానికి మంచి పేరు తెచ్చేలా కృషి చేయాలని సూచించారు. ఇలా విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా, వారి భవిష్యత్ ప్రగతికి మార్గదర్శనం చేయడం వంటి పనులు ఉపాధ్యాయులు చేయవలసిన ముఖ్యమైన బాధ్యతలలో భాగమని తెలిపారు. అధికారుల సందర్శన ద్వారా విద్యార్థులు మాత్రమే కాకుండా పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు మరియు సమాజానికి సానుకూలమైన మార్పులను తీసుకురాగలదని సూచించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాఠశాల సందర్శన సందర్భంగా ప్రధానోపాధ్యాయులను పిలిపించి పాఠశాలలో ప్రస్తుతం ఉన్న వసతులు, విద్యార్థులకు అందుబాటులో ఉన్న వనరులు, గత సంవత్సరం పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విజయం కోసం మరింత మెరుగైన వసతులు కల్పించడంపై చర్చ జరిపిన కలెక్టర్, పాఠశాల అభివృద్ధికి అవసరమైన చర్యలను పరిశీలించారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం ఉండే సౌకర్యాల ప్రాముఖ్యతను పాఠశాల సిబ్బందికి వివరించి, మెరుగైన ఫలితాలను సాధించేందుకు అనుకూలమైన వాతావరణం కల్పించడంలో అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ బన్సీలాల్ తహసిల్దార్ విష్ణువర్ధన్ రావు, పాఠశాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకం కాదు - ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ



**జడ్చర్ల మేజర్న్యూస్:** ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగానికి వ్యతిరేకం కాదని, సుప్రీంకోర్టులో ఏడుగురు జడ్జీల రాజ్యాంగ ధర్మాసనం స్పష్టంగా తీర్పు చెప్పినా కూడా మాలలు కుహానా బుద్ధితో అసత్యాలు ప్రచారం చేస్తూ వర్గీకరణను అడ్డుకోవడానికి ప్రయత్నాలు చేయడం దుర్మార్గమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ అన్నారు. జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ భవన్ హాల్ లో వేల గొంతులు లక్షల డప్పుల సన్నాహక సదస్సును టైగర్ జంగయ్య మాదిగ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాజ్యాంగంలో ఆర్టికల్ 341 ఎస్సీ వర్గీకరణను అంగీకరించదనే అబద్ధాలను మాలలు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఆర్టికల్ 341 ప్రకారం ఏదైనా ఒక కులాన్ని ఎస్సీల జాబితాలో చేర్చాలన్న , ఏదైనా కులాన్ని తొలగించాలన్న పార్లమెంట్ కు మాత్రమే అధికారం ఉందని తెలుపుతుందని, అయితే ఎస్సీ వర్గీకరణ చేయడం అంటే ఏ కులాన్ని చేర్చడం / తొలగించే చర్య కాదని ఎస్సీల జాబితాలో ఉన్న అన్ని కులాలకు రిజర్వేషన్లు పంచే చర్య అని అన్నారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 కు స్ఫూర్తిగా ఉందని సుప్రీం కోర్టు పేర్కొన్న విషయం మాలలు గుర్తు పెట్టుకోవాలని అన్నారు . మాలలు మాత్రమే రాజ్యాంగ కోవిదులు అన్నట్లు మిగితా వాళ్లకు రాజ్యాంగం గురించి తెలియదన్నట్లు భావించి అతి తెలివితేటలు ప్రదర్శించడం మానుకోవాలని అన్నారు.ఆర్టికల్ 14 అందరి సమాన అవకాశాలు రావాలని స్పష్టం చేస్తుందని, ఆ ప్రకారం ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు సమాన అవకాశాలు రావడం కోసం ఎస్సీ వర్గీకరణ జరగాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించే వాళ్లు రాజ్యాంగ ద్రోహులుగా మిగిలిపోతారని అన్నారు. సమానత్వాన్ని సాధించడానికి ఉపయోగపడాల్సిన రిజర్వేషన్లు మాలల దోపిడీ వల్ల అసమానత్వనికి దారి తీసిందని అన్నారు.ఇదీ అంబేద్కర్ స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. ఈ చివరి సమయంలోనైనా ఎస్సీ వర్గీకరణకు సహకరించి మాలలు అంబేద్కర్ వారసులుగా నిరూపించుకోవాలని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన నెల రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణను హర్యానా ప్రభుత్వం అమలులోకి తీసుకువస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఇన్ని నెలలు ఎందుకు జాప్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ మీద మాలలు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టడానికి ఫిబ్రవరి 7 న హైదరాబాద్ లో వేల గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అన్ని వర్గాలు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా జనవరి 28న మహబూబ్ నగర్ జిల్లా స్థాయి సన్నాహక ప్రదర్శనను జడ్చర్లలో నిర్వహిస్తున్నామని, ముఖ్యఅతిథిగా మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో టైగర్ జంగయ్య,కొంగలి నాగరాజు, కౌన్సిలర్ ఆలూరు శశికిరణ్, కోడ్గల్ యాదయ్య, కరాటే శ్రీను, రొట్టె శేఖర్, డప్పు కృష్ణ, వినోద్ కుమార్, ప్రవీణ్, శైలజ, అరేళ్ళ యాదయ్య, శ్రీరాములు, వస్పుల శేఖర్, నరిగే యాదయ్య, లక్ష్మయ్య, బాల్ రాజ్, రాంచందర్, కాన్షిరాం, యాదయ్య, గోప్లాపూర్ యాదయ్య, పాల్గొన్నారు.

# అన్ని పార్టీలు జిల్లా అధ్యక్షులుగా బీసీలకు అవకాశం కల్పించాలి

## - బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు ఎం. శ్రీనివాస్ సాగర్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** పాలమూరు జిల్లా అధ్యక్షులుగా అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు బీసీలకు అవకాశం కల్పించాలని బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఏం.శ్రీనివాస్ సాగర్ డిమాండ్ చేశారు.. ఈరోజు రోడ్లు భవనాల శాఖ అతిథిగృహం దగ్గర గురువారం విలేకరులతో మాట్లాడుతూ ,అన్ని ప్రధాన పార్టీలు జిల్లా అధ్యక్షులుగా అగ్రవర్ణాలకు చెందిన వారు ఉన్నారు కాబట్టి ఈరోజు జిల్లా వ్యాప్తంగా బీసీ భావజాలం వ్యాప్తి చెందిన ఈ తరుణంలో ఎన్నో ఏళ్లుగా పార్టీలకు అంకితభావంతో పనిచేసిన బీసీ నాయకులు ఉన్నారు కాబట్టి వారికి అధ్యక్షులుగా అవకాశం కల్పించాలన్నారు. త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే ఎన్నికల వెళ్లాలని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఉంది కనుక ఆ పార్టీ నుంచి బీసీలకు అధ్యక్షులుగా అవకాశం కల్పిస్తే బీసీలకు న్యాయం చేసిన వారు అవతారన్నారు. భారతీయ జనతా పార్టీ బీసీల పక్షపాతిగా చెప్పుకుంటూ ముందుకు వెళుతున్నారు కాబట్టి ఆ పార్టీలో సీనియర్ నాయకులుగా బీసీలు ఉన్నారు వారికి అవకాశం కల్పిస్తే బీసీల నుంచి మద్దతు లభించే అవకాశం ఉంటుందన్నారు. టిఆర్ఎస్ పార్టీ నుంచి మాజీ మంత్రి ఇప్పటికి అధ్యక్షులుగా ఉన్నారు .ఇక్కడ బీసీలకు అవకాశం కల్పిస్తే పార్టీ కూడా పటిష్టంగా తయారై భవిష్యత్తులో అధికార దిశగా అడుగులు వేసేందుకు అవకాశాలు ఏర్పడతాయన్నారు. మూడు ప్రధాన పార్టీలు అధ్యక్షులుగా బీసీలకు అవకాశం కల్పిస్తే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీసీల నుంచి మద్దతు కూడగట్టుకోవడంతో పాటు వారి మద్దతు పొందే అవకాశాలు ఉంటాయని శ్రీనివాస్ సాగర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘ జిల్లా అధ్యక్షుడు దుర్గేశ్, బీసీ సమాజ్ దేవరకద్ర నియోజక కన్వీనర్ బి.శేఖర్, బీసీ సమాజ్ భూత్పూరు మండల కన్వీనర్ ఆంజనేయులు, రజక సంఘం ఉపాధ్యక్షుడు నరసింహులు,ప్రధాన కార్యదర్శి దుద్యాల మల్లేష్,బీసీ సమాజ్ సభ్యుడు విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ వ్యవసాయ మార్కెట్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి : చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో అన్ని రకాల ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ గణేష్ ను తెలిపారు.గురువారం మార్కెట్ యార్డ్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ... స్థానిక మార్కెట్ యార్డులో అన్ని రకాల ధాన్యాలను కొనుగోలు చేస్తున్నామని. ప్రస్తుతం కందుల కొనుగోలు కొనసాగుతుందని ఆయా దాన్యాల రేట్లు కర్ణాటక కంటే మన దగ్గరే ఎక్కువ ఉందని వారు అన్నారు. మక్తల్ మార్కెట్లో రైతులకు గిట్టుబాటు అయ్యే ధరలను వ్యాపారస్తులు రైతులకు ఇచ్చే విధంగా చూస్తున్నామని అన్నారు.ఈ అవకాశాన్ని స్థానిక రైతులు సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ రాధా లక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ గణేష్ కుమార్ కోరారు.

# సంక్షేమ పథకాల అమలుకై గ్రామ సభలు

## - ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల ఎంపికపై నిలదీత



**వంగూరు మేజర్ న్యూస్.** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించేందుకు ప్రజా పాలనలో భాగంగా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం మండలంలోని వెనమలపల్లి సర్వారెడ్డిపల్లి తండా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు లబ్ధిదారుల ఎంపిక గురించి సంబంధిత అధికారులు వివరించారు. సర్వారెడ్డిపల్లి తండాలో ఎంపీడీవో విజయభాస్కర్ మాట్లాడుతుండగా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల జాబితాను బహిర్గతం చేసి చదివి వినిపించాలని లబ్ధిదారులు డిమాండ్ చేశారు. వంగూరు మండల కేంద్రంతో పాటు మరికొన్ని గ్రామాలలో నిర్వహించిన గ్రామసభల్లో ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల లబ్ధిదారుల జాబితా ఎంపిక సక్రమంగా జరగలేదని నిజమైన లబ్ధిదారులను వదిలేశారని అధికారులను నిలదీశారు. నిజమైన అర్హులు ఉంటే తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సంబంధిత అధికారులు లబ్ధిదారులతో చెప్పడంతో గందరగోళం సద్దుమణిగింది. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వెంకటరమణ ఆర్ఐ సుధా అనిల్ కుమార్ కార్యదర్శులు అంజలి అంజనేయులు గ్రామస్తులు లింగమ్మ సూర్య నాయక్ జీవన్ బధ్యానాయక్ గ్రామస్తులు పాల్గొన్నారు

# పిఎస్ హెచ్ఎం టేబుల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీఈవో




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కు జిల్లా విద్యాశాఖ అధికారిక ఇటీవల బాధ్యతలు తీసుకున్న అబ్దుల్ ఘని ని ప్రాథమిక పాఠశాల లా ప్రధాన ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు జిల్లా కార్యాలయంలో డిఇఓ ను సన్మానించిన అనంతరం అబ్దుల్ ఘనీ చేతుల మీదుగా పి ఎస్ హెచ్ ఎం అసోసియేషన్ వనపర్తి జిల్లా టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు %+%. రంగస్వామి, ప్రధాన కార్యదర్శి పలుస శ్రీనివాసులు గౌడ్ , కోశాధికారి పావనం చంద్రశేఖర్ మీడియా కార్యదర్శి %ూ%.విజయ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చెన్నకేశవులు, ప్రచార కార్యదర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు,

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపురం మండల పరిధిలోని కంబలపురం గ్రామానికి చెందిన వంకరమోని పెంటయ్య అనారోగ్యంతో గురువారం ఉదయం 03:00 గం సమయం లో మరణించడం జరిగింది. ఈ విషయం మండల నాయకులు వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి దృష్టికి తీసుకుపోగా మరణించిన వారి కుటుంబానికి సానుభూతి ప్రకటించి దుఃఖంలో ఉన్న అట్టి కుటుంబాన్ని ఓదార్చి ఆర్థిక సహాయం చేయవలసిందిగా కాంగ్రెస్ నాయకులను ఆదేశించడం జరిగింది. మృతుడి కుటుంబానికి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి మృతుడి ఇంటికి చేరుకొని కంబాలపురం గ్రామ కాంగ్రెస్ కన్వీనర్ డి మల్లేష్ యాదవ్ మరియు గ్రామ మాజీ ఉపసర్పంచ్ కృష్ణయ్య చేతుల మీదుగా 5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేసి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ప్రభుత్వం తరుపున ఆకుటుంబాన్ని ఆదుకుంటామని మండల మరియు గ్రామనాయకులు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంబాలాపురం గ్రామ కాంగ్రెస్ కన్వీనర్ డి మల్లేష్, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, మాజీ ఉపసర్పంచ్ బోయ కృష్ణయ్య , కాంగ్రెస్ నాయకులు కూతల లక్ష్మయ్య ,మేకల రాముడు,నగేష్,కేశర్ శాంతయ్య ,ఒడ్డే శ్రీను ,మౌలాలి, వెంకటేష్, వెంకటకయ్య ,బోయ ఆనంద్, గోవిందు మరియు మేకల రాజకుమార్ తదితరులు పాల్గొని లిమృతదేహానికి నివాళులర్పించడం జరిగింది.

# ఘనంగా నేతాజీ జయంతి

**జడ్చర్ల మేజర్ న్యూస్:** కావేరమ్మపేట గణేష్ యూత్ సేన ఆధ్వర్యంలో గురువారం నేతాజీ 128వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కావేరమ్మపేట గ్రామ చావిడి దగ్గర ఉన్న నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జడ్చర్ల మాజీ సర్పంచ్ బుక్క వెంకటేశం, నాయకులు బుక్క చెన్నయ్య, గిరమోని రవీందర్, గణేష్ యూత్ సేన అద్యక్షుడు గోనెల నరేందర్, సభ్యులు గుండు చంద్రశేఖర్, విజయ్ కుమార్, మిద్దె నాగరాజు, బుక్క శివ, గుండు శ్రీశైలం, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి నవీన్, మల్లేష్, శేఖర్ గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


















**మక్తల్ మేజర్ న్యూస్** పట్టణ కేంద్రంలోని వాసవి మాతా చౌరస్తా, నేతాజీ మార్గ్ నందు విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ పట్టణ అధ్యక్షులు వాకిటి భీమన్న ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రఖండ అధ్యక్షుడు కే సత్యనారాయణ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాలమూరు జిల్లా బజరంగ్ సప్తయిక్ మిలన్ ప్రముఖ్ భీమేష్, ప్రఖండ సంయోజక్ రాహుల్, పట్టణ ప్రముక్ మూర్తి, గోరక్ష సహ ప్రముఖ్ అక్షయ్, అంజి, ఆనంద్, నవీన్ బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

***నేతాజీ జీవితం ఆదర్శం కావాలి : బిజెపి రాష్ట్ర నేత రతంగ్***

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** స్వాతంత్ర సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలనీ బిజెపి రాష్ట్ర నేత కే. రతంగ్ పాండు రెడ్డి అన్నారు.గురువారం నారాయణపేట పట్టణం సుభాష్ రోడ్డులో గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ వద్ద భారతీయ జనతా పార్టీ నగర అధ్యక్షుడు పోశల్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పరాక్రమ దివస్ ను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురామయ్య గౌడ్, నాయకులు రఘువీర్ ,సిద్ధి వెంకట్ రాములు,మిర్చి వెంకటయ్య , కౌన్సిలర్లు సత్య రఘు పాల్ , సిద్ధి విశాలాక్షి, అనూష రఘు, రమేష్, శ్రీనివాస్ కమలా పూర్, రఘు,శ్రీపాద్, సైదప్ప, పాండు, నక్క సత్యనారాయణ, జంగం శేఖర్ సూర్యకాంత్ నామాజీ ,చలపతి, శీను, యువ మోర్చా నాయకులు మోహన్ చేతన్ అరవింద్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు

***హర్యానా రాజ్ భవన్‌లో నేతాజీ కి నివాళి అర్పించిన గవర్నర్,నామాజీ***

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్వాతంత్ర సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ,బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ గురువారం సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేతాజీ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు.

**నారాయణపేట మేజర్ న్యూస్:** సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా గురువారం రోజు జిల్లా కేంద్రంలో సుభాష్ రోడ్డు లో ఉన్న సుభాష్ చంద్రబోస్ విగ్రహం దగ్గర ఘనంగా జయంతి ఉత్సవాల వెడుకులను బిఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ బి.ఆర్.ఎస్.అధ్యక్షుడు పట్టణ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి సందర్భంగా పరాక్రమ్ దివాస్ ను గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో స్వామి వివేకానంద సేవ బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులతో కలిసి నిర్వాహకులు ఆసుపత్రిలో గర్భిణి స్త్రీలు, రోగులు, డయాలసిస్ బాధితులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ శివరాం మాట్లాడుతూ సుభాష్ చంద్ర బోస్ జీవితం యువతకు ఎంతో ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు దుర్గాప్రసాద్ , సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్, సభ్యులు హర్షిత్ , లక్ష్మి నరసింహ , అజయ్ , గౌతమ్ , ఉత్తేజ్ తదితరులు ఉన్నారు.

**జడ్చర్ల మేజర్ న్యూస్ :** డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జడ్చర్ల లో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. నర్మద మాట్లాడుతూ నేతాజీ జననం తప్ప మరణం లేని మహనీయుడని, దేశం కోసం జీవితాన్నిధారపోసిన మహనీయుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసులు, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సదాశివయ్య, డా. మాధురి, డా. నందకిశోర్ , వివిధ విభాగాధిపతులు, అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



**జడ్చర్ల, మేజర్ న్యూస్:** జననం తప్ప మరణం లేని మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని, దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన సేవలు అమూల్యమైనవని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. నేతాజీ జయంతి సందర్భంగా గురువారం జడ్చర్ల పట్టణంలోని నేతాజీ చౌరస్తాలోని నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మీనాజుద్దీన్, కాంగ్రెస్ నాయకులు నిత్యానందం, బుక్క వెంకటేశం, అశోక్ యాదవ్, బాద్మీ రవిశంకర్, పెద్ద బాలకృష్ణ, సర్ఫరాజ్, ఎంఈఓ మంజులా దేవి, నేతాజీ యువజన సంఘం, ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

***నేతాజీ జీవితం విద్యార్థులకు ఆదర్శం-ఏ ఎం ఓ శ్రీనివాస్***

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని బండమీది పల్లి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల (బాలురు) లో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ దుంకుడు శ్రీనివాస్ అతిథిగా పాల్గొని విద్యార్థులకు నేతాజీ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన కృషిని వివరించారు. నేతాజీ చిత్రపటానికి పుష్పమాల వేసి నివాళులర్పించారు. పాఠశాలలో ఆట వస్తువులు లేనందున తన వంతుగా రూ. 3000 విద్యార్థులకు బహూకరించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేకాధికారి కలీం, ఉపాధ్యాయులు జ్యోతి, చెన్నయ్య, బాలస్వామి విద్యార్థులు పాల్గొన్నారు.

## జడ్చర్ల వార్డు సభల్లో అడిషనల్ కలెక్టర్, ఎమ్మెల్యే





**జడ్చర్ల మేజర్‌న్యూస్:** ప్రజా పాలనలో భాగంగా గురువారం జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో 9వ వార్డులో నిర్వహించిన వార్డు సభకు జిల్లా అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ హాజరు కాగా, 18వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పాల్గొన్నారు. 9వ వార్డులో వార్డు కౌన్సిలర్ చైతన్య చౌహన్, 18వ వార్డులో కౌన్సిలర్ రహీం, 26వ వార్డులో కౌన్సిలర్ శశికిరణ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. మున్సిపల్ కమిషనర్ జి.లక్ష్మారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ శివకుమార్, నర్సింలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**వెల్దండ, మేజర్‌న్యూస్.** మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామ పంచాయతీ గొల్లోని పల్లి గ్రామంలో గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అంగన్వాడి కేంద్ర భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు కోసం అంగన్వాడీలను ప్రోత్సహిస్తుందన్నారు. చిన్నారులకు ప్రధానంగా పౌష్టికాహారం అందించడమే ఉద్దేశంగా ప్రీస్కూల్స్ ను మరింత బలోపేతం చేస్తుందన్నారు. కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వావిళ్ల మనీలా సంజీవ యాదవ్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత రెడ్డి , కాంగ్రెస్ నాయకులు తలసాని వెంకటరెడ్డి, సామేలు, పుల్ సింగ్ నాయక్, దేశనాయక్, అంగన్వాడి టీచర్ దుల్ల శివలీల తదితరులు పాల్గొన్నారు

## పీయూలో న్యాక్ బృందం



**మహబూబ్ నగర్ పీయూ మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ లో మూడు రోజుల న్యాక్ పర్యటన లో భాగంగా మొదటి రోజు గురువారం పీ యూ క్యాంపస్ లో న్యాక్ సభ్యులు పర్యటించారు. న్యాక్ పీర్ టీం సభ్యులు పలు విభాగలలో జరిగిన పురోగతి ని పరిశీలించారు.న్యాక్ టీం తో వీసీ శ్రీనివాస్ , రిజిస్ట్రార్ చెన్నప్ప ,ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల చే చేసిన సా%శీ%స్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

# కేంద్ర నిధులతో రాష్ట్ర అభివృద్ధి

**- అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు**
**- గ్రామీణ అభివృద్ధిని అడ్డుకుంటే సహించేది లేదు - ఎంపీ డీకే అరుణ**





**అమరచింత, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వ మంజూరు చేస్తున్న నిధులతో రాష్ట్ర అభివృద్ధి జరుగుతున్నదని ఎంపీ. డీకే అరుణ పేర్కొన్నారు. గురువారం అమరచింత మండల కేంద్రంలోని దశమి కట్ట దగ్గర పద్మకు 13 కోట్ల వ్యయంతో నిర్మించనున్న కేంద్ర ప్రభుత్వ అమృత్ 2.0 తాగునీటి సరఫరా పథకానికి ఎంపీ. డీకే అరుణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ పట్టణంలో నిర్మించనున్న మంచినీటి సరఫరా పథకంలో భాగంగా 11 లక్షల కెపాసిటీ వాటర్ ట్యాంక్ నిర్మాణం, ఇందులో ఆరు లక్షల కేపాసిటీ వాటర్ ట్యాంక్ దశమి కట్ట దగ్గర, ఐదు లక్షల కెపాసిటీ గల వాటర్ ట్యాంకులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. పట్టణములో అదనంగా 980 కొత్త నల్ల కనెక్షన్ ఇండ్లకు మంచినీటి సరఫరాకు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి ప్రతిరోజు నిరంతరంగా కుటుంబాలకు మంచినీరు సరఫరాయే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని డీకే అరుణ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతున్నదని ఆమె తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులతో అభివృద్ధి జరుగుతుంటే కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు అభివృద్ధిని అడ్డుకుంటున్నారని అరుణ ఆరోపించారు. అభివృద్ధి పనుల శంకుస్థాపనలకు స్థానిక ఎమ్మెల్యే వాకితి శ్రీహరి హాజరు కాకపోవడం బాధాకర విషయమని ఆమె అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరుకాకుండా అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్నారని ఆమె విచారం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పనులను అడ్డుకుంటే సహించే లేదని ఆమె హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో రాష్ట్రంలో అంగన్వాడి కేంద్రాలు, స్మశాన వాటికలు, రహదారుల పనులను చేస్తూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై బురద జల్లితే సహించే లేదేని హెచ్చరించారు. రాష్ట్ర అభివృద్ధికై కేంద్ర నిధులను తేవడానికి ప్రతిరోజు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి వస్తున్నారు. కానీ గ్రామీణ అభివృద్ధి పనుల విషయంలో ఇక్కడి ప్రజాప్రతినిధులు సహకరిస్తా లేదని ఆమె విచారం వ్యక్తం చేశారు. ప్రజలందరూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలన్నీ వినియోగించుకోవాలని డీకే అరుణ కోరారు. ఈ కార్యక్రమంలో అమరచింత పురపాలక చైర్పర్సన్ వి మంగమ్మ, కమిషనర్ నూరుల్ నజీబ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంతరెడ్డి, పద్మజా రెడ్డి, బిజెపి నాయకులు మేర్వ రాజు, క్యామ భాస్కర్, అశోక్ కుమార్, కౌన్సిలర్లు మంగళ లావణ్య, సింధు, లెనిన్, ఉషారాణి, లక్ష్మి, మాధవి, బిజెపి నాయకులు నరాల నారాయణ, మంగ అంజి, హరీష్, శ్రీనివాస్ యాదవ్, సిద్ధు, మిషన్ భగీరథ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి లబ్ధిదారులను ఎంపిక చేయండి

**- తల్లిదండ్రులు విద్యార్థులను ఉన్నత లక్ష్యంతో చదివించాలి**
**- పానగల్ గ్రామసభలో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో సెంటు భూమి లేని పేదలందరిని అర్హులుగా గుర్తించాలని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. గురువారం మధ్యాహ్నం పాన్గల్ మండలం గ్రామ సభలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనన్న నాలుగు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లాబ్ధిదారునికి అందాలని సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై అధికారులతో మాట్లాడుతూ కొంతమంది కూలీలు ఎక్కువ కూలీ వస్తుందని ఉపాధి హామీ పనిలో కాకుండా బయట పనికి పోవచ్చని అంతమాత్రాన వారిని అనర్హులుగా చెప్పలేమని చెప్పారు. అందువల్ల ఉపాధి హామీలో కూలీ, జాబ్ కార్డుకు సంబంధం లేకుండా సెంటు భూమి లేని కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులుగా గుర్తించాలని ఆదేశించారు. బయట ఎవరో చెప్పే మాటలు, దుష్ప్రచారాలను నమ్మవద్దని, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ మంజూరు చేయడం జరుగుతుందనీ తెలియజేశారు. పిల్లలకు బాగా చదివించాలని, ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి వసతులు, నాణ్యమైన విద్యా అందించడం జరుగుతుంది కాబట్టి ప్రైవేట్ పాఠశాలలకు పంపించి డబ్బులు వృథా చేసుకోవద్దని సూచించారు. పౌష్టికాహారంతో పాటు కనీస వ్యాయామం చేసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అనంతరం 61 మంది కళ్యాణ లక్ష్మి, 2 శాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు అందరినీ గుర్తించడమే గ్రామ సభ ముఖ్య ఉద్దేశ్యమని, గ్రామ సభ అనేది చాలా బలమైన వేదిక అని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పాన్ గల్ గ్రామంలో ఇటీవల చేసిన రైతు రుణమాఫీ లో 658 మంది రైతులకు 5.30 కోట్ల రుణమాఫీ జరిగినట్లు తెలిపారు. రైతు భరోసా కింద 25 ఎకరాల భూమిని వ్యవసాయ యోగ్యత లేని భూమి గా గుర్తించినట్లు తెలియజేశారు.ఆర్డీఓ సుబ్రమణ్యం, ప్రత్యేక అధికారి ఉమాదేవి, తహసిల్దార్, ఎంపీడిఓ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు .

## అర్హులందరికీ సంక్షేమ పథకాల ఫలాలు : ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**లింగాల,మేజర్ న్యూస్:** పేదలకు అండగా నిలిచే కాంగ్రెస్ ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తామని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం మండల పరిధిలోని కేసి తాండ, మగ్దూం పూర్ గ్రామ సచివాలయాల్లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు.సన్న వడ్ల కు 500 బోనస్ ఇచ్చామని, గతంలో ఎప్పుడు లేని విధంగా ధాన్యం సేకరణ చేసిన 48 గంటల్లోపు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తూ అనేక పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ లను దశలవారీగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలలో అర్హత ఉన్నవారికి ఏడాదికి ఎకరాకి 12వేలు ఇచ్చే రైతు భరోసా, దేశంలోనే మొదటిసారిగా భూమి లేని ఉపాధి హామీ రైతు కూలీలకు ఏడాదికి 12 వేలు ఇచ్చే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల జారీ పథకాల గూర్చి ప్రజలతో చర్చించి ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ సరైన నిర్ణయం తీసుకోవడానికి గ్రామ సభలు దోహదపడతాయని అన్నారు. ప్రభుత్వం ఈనెల 26 నుండి అమలు చేయనున్న నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వ 10 ఏళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా నిరుపేదలకు ఇవ్వలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందిస్తామని ఇది నిరంతర ప్రక్రియ అని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. తొందర్లోనే రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని అన్నారు. పేదరికాన్ని నిర్మూలిస్తూ ప్రజా సంక్షేమ ధ్యేయంగా ప్రణాళిక బద్ధంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అచ్చంపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కొండల్ రావు, మాజీ వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా, పట్టణ మహిళ అధ్యక్షురాలు విజయలక్ష్మి, కాంగ్రెస్ నాయకులు సుధాకర్ గౌడ్, జగదీష్, యాసాని వెంకటస్వామి, సాయిరెడ్డి, ప్రత్యేక అధికారి, వ్యవసాయ అధికారి సీతారాం నాయక్,అనిల్ ,డిప్యూటీ తాసిల్దార్ పట్టాభి తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్, రాజాపూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : ఊట్కూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757